# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 30-03-2024 | సంపుటి: 17 | సంచిక: 20 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారతదేశంలో భాగమే

**చైనాకు తేల్చి చెప్పిన విదేశాంగ మంత్రిత్వ శాఖ**



న్యూఢిల్లీ,మార్చి29: అరుణాచల్ ప్రదేశ్ తమ వాటాగా పేర్కొంటూ వస్తున్న నిరంతర ప్రకటనలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. బీజింగ్ తన అసంబద్ధ వాదనలను ఎన్నిసార్లు పునరావృతం చేసినా, మిగతా 2లో..

## దానం అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పునరాలోచన

**బొంతు రామ్మోహన్‌కు అవకాశం ఇచ్చే యోచన**



హైదరాబాద్,మార్చి29: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడంపై కాంగ్రెస్ పునరాలోచనలో పడింది. ఆయన అభ్యర్థిత్వాన్ని మార్చాలని చూస్తోంది. ఆయన స్థానంలో మిగతా 2లో..

## అమెరికా, జర్మనీ బాటలో నడిచిన యూఎన్..

**కేజ్రీవాల్ అరెస్ట్‌పై స్పందించిన పలు దేశాలు**

న్యూఢిల్లీ,మార్చి29: ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సార్వత్రిక ఎన్నికల ముందు అరెస్ట్ కావడం ప్రపంచవ్యాప్తంగా ఆశ్చర్యం కలిగించింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇటీవలే అగ్రరాజ్యం అమెరికా, జర్మనీలు స్పందించగా.. ఈ దేశాలకు భారత్ గట్టిగానే బదులు చెప్పింది. అయితే ఈ వ్యవహారంపై వాటికి భారత్ బదులిచ్చిన ఒక్కరోజు తర్వాత.. ఏకంగా ఐక్యరాజ్య సమితి సైతం స్పందించడం అందర్నీ మిగతా 12లో..



## 31న కేజ్రీవాల్ కోసం కూటమి భారీ ర్యాలీ

**రాంలీలా మైదాన్‌లో ర్యాలీ**
**ర్యాలీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి**

న్యూఢిల్లీ,మార్చి29: ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా మార్చి 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఇండియా కూటమి తలపెట్టిన భారీ ర్యాలీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అలాగే పోలీసు అధికారుల నుంచి కూడా గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్లుగా సమాచారం. కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడాన్ని ఇండియా మిగతా 12లో..



# ఫోన్‌ట్యాపింగ్‌లో కేటీఆర్ చిప్పకూడు తినాల్సిందే

- సిగ్గులేకుండా ట్యాప్ చేశామని చెప్పడం అహంకారమే
- కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ జరుగుతోంది
- వందరోజుల పాలనలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం
- ఉద్యోగులకు ఠంచన్‌గా జీతాలు ఇస్తున్నాం
- వాల్మీకి బోయల సమస్యలు పరిష్కరిస్తాం

**గాంధీభవన్‌లో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి29: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది ఫోన్‌లు విన్నామని కేటీఆర్ అంటున్నారని, అలా చేసి ఉంటే చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు. పొరపాట్లు చేయ్యొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా మిగతా 2లో..

## కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది

- దీనిని ఎవరూ కాదనలేని సత్యం
- కాంగ్రెస్‌లో చేరడంలో ఎలాంటి రాజకీయం లేదన్న కేకే
- కడియంను పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్
- అంగీకరించిన కడియం, కావ్యలు
- సిఎం రేవంత్ రెడ్డితో కేకే భేటీ

**బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ కె కేశవరావు రాజీనామా**

హైదరాబాద్,మార్చి29: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు భేటీ అయ్యారు. డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన కేకే.. ముఖ్యమంత్రితో పార్టీ చేరికకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం..

- టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు
- దేశంలో తొలి కేసుగా గుర్తింపు

**ఇద్దరు అధికారులకు ఐదురోజుల కస్టడీ**



హైదరాబాద్,మార్చి29: గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సంచలనంగా మారింది. ఈ ఫోను ట్యాపింగ్ కేసుపై శుక్రవారం అధికారికంగా బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు చేశారు. దేశంలోనే తొలిసారిగా టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు.. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. మిగతా 12లో..

## కేసీఆర్‌ను వెన్నాడుతున్న పాపాలు

- యాదగిరిగుట్ట పేరు మార్చడమే మొదటి తప్పు
- దేవుడిపేరుతో అక్రమాలు, అవినీతికి తెగించారు
- కాళేశ్వరంలోనూ అక్రమాలు అనేకం
- ఫోన్ ట్యాపింగ్ ఏ రాష్ట్రంలోనూ లేదు
- మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు
- ఫోన్ ట్యాపింగ్‌లో సుమోటో కేసుపెట్టాలి
- కేటీఆర్ స్వయంగా ట్యాపింగ్ ఒప్పుకున్నాడు

**మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలు**




హైదరాబాద్,మార్చి29: బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ గతంలో చేసిన పాపాలే.. ప్రస్తుతం ఆయన్ని చుట్టుముడుతున్నాయని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో కేసీఆర్ పాలనను ఈ సందర్భంగా ఆయన తూర్పారబెట్టారు. యాదగిరిగుట్ట పేరు మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు అని మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు భారీషాక్

- కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఐటీ నోటీసులు
- 1,700 కోట్ల చెల్లించాలంటూ నోటీసు
- దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు
- ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్యే
- కాంగ్రెస్ అడ్వకేట్, ఎంపీ వివేక్ తంఖా

న్యూఢిల్లీ,మార్చి29: లోక్‌సభ ఎన్నికల వేళ ఐటీ వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడటం లేదు. ఈ అంశంలో ఆ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి ఐటీ శాఖ మరోసారి నోటీసులు ఇచ్చింది. నోటీసుల విషయాన్ని కాంగ్రెస్ అడ్వకేట్, ఎంపీ వివేక్ తంఖా శుక్రవారం తెలిపారు. తమపై ఐటీ శాఖ ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. వెంటనే ఆ పార్టీకి నోటీసులు ఇచ్చింది ఐటీ శాఖ. 2017-18 నుంచి 2020-21 వరకు సంబంధించిన మిగతా 2లో..





## మెదక్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

మెదక్,మార్చి29: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడేసందర్భంగా వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. శిలువకు తనకు తానే లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. మిగతా 12లో..

## మాడు పగిలే ఎండలు..

- భగభగమండుతున్న ఎండలు
- తెలంగాణలో పెరుగుతోన్న ఉష్ణోగ్రతలు

**ఏప్రిల్ నుంచి పెరగనున్న వడగాల్పులు**

హైదరాబాద్,మార్చి29: హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. శుక్రవారం ఆదిలాబాద్‌లో 43.3, నల్గొండ జిల్లా నాంపల్లిలో 43, గద్వాల్ 42.8, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దనోరాలో 42.7, రంగారెడ్డి జిల్లా మిగతా 2లో..



## లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడి

**హిజ్బుల్లా కీలక కమాండర్ హతం**

లెబనాన్,మార్చి29: లెబనాన్‌పై ఇజ్రాయిల్ విరుచుకుపడింది. శుక్రవారం భారీగా వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూప్ రాకెట్ యూనిట్ డిప్యూటీ హెడ్ మరణించినట్లు తెలిపింది. మిగతా 12లో..



## గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీ పెంపు

- ఏప్రిల్ నుంచి కొత్త వేతనం అమలు
- కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



న్యూఢిల్లీ,మార్చి29: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి కూలి పెరగనుంది. వచ్చే నెల 1వ తేదీ నుంచి కొత్త వేతనం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వు లు జారీ చేసింది. దీంతో రోజుకు రూ. 272 అందుతున్న మిగతా 12లో..

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

**పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ఔట్**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య**

మహబూబ్‌నగర్,మార్చి29: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే ఎన్నికల తర్వాత మరింత బలహీనపడే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరోసారి దేశానికి ఎవరు ప్రధాని కావాలోప్రజలు నిర్ణయం తీసుకున్నారని.. అందుకు మోదీనే సరైన నాయకుడిగా గుర్తించారని తెలిపారు. కర్ణాటకలో 90 శాతం ఎంపీ స్థానాలు బీజేపీ గెలుస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో రియాల్టర్లు, బిల్డర్లను, వ్యాపారులను సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 12లో..



## మాండ్య నుంచి బరిలో కుమారస్వామి

**అభ్యర్థులను ప్రకటించిన జేడీఎస్**

మాండ్య,మార్చి29: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి బరిలోకి దిగుతున్నారు. దాదాపు 10 ఏళ్ల తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ఆయన ఎంట్రీ ఇస్తున్నారు. శుక్రవారం విడుదల చేసిన జేడీఎస్ జాబితాలో కుమారస్వామి పేరు మిగతా 12లో..

# సంపాదకీయం

## బిఆర్‌ఎస్‌కు పొగపెడుతున్న రాజకీయాలు !

రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్షణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని బేరీజు వేసుకుంటున్నారు. కెసిఆర్ నేర్పిన సిద్ధాంతం ఇది. ఆయన నేర్పిన సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యే నను నిస్సిగ్గుగా టిఆర్‌ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ ముద్ర వేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్‌ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలుచెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించాల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగలగాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. కానీ ప్రచారంలోనే అభివృద్ధిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్‌ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్‌ఎస్ అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. బిఆర్‌ఎస్ విషయంలో ఇదే జరిగింది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈ కాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి కెసిఆర్ ..కేవలం కుటుంబ పాలనకు తెరతీసారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్రంగా ప్రభావం చూపింది. అందుకే కాంగ్రెస్, బిజెపలను లక్ష్యంగా చేసుకుని వారి విమర్శలను గట్టిగా తిప్పికొట్టినా ప్రజలు నమ్మడం లేదు. అందుకే నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. లేదా బిజెపిలో చేరుతున్నారు. ఈ రెండు పార్టీల క్ష్యం ఒక్కటే. బిఆర్‌ఎస్‌ను దెబ్బతీయడం. దీనిని దెబ్బతీసినా ప్రజల్లో సానుభూతి లేదు. అయ్యో కెసిఆర్ అని ఏ ఒక్కరూ అనడం లేదు. ఎందుకంటే స్వయంకృతం తప్ప మరోటి కాదు. ప్రజల్లో సానుభూతి లేకుండా చేసుకున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బిఆర్‌ఎస్ మాత్రమే. గతంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న పార్టీలన్నీ మళ్లీ ప్రజల్లో నిలవగలిగాయి. అందుకు టిడిపి, కాంగ్రెస్, బిజెపిలను చూస్తే తెలుస్తుంది. ఇకపోతే కెసిఆర్ వద్ద అధికారం ఉన్నా ఇంతకాలం నేతలు అణగిమణిగి ఉన్నారు. అధికార పార్టీలో ఉండాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రజల సమస్యలను, ప్రజాప్రతినిధుల నుంచి తెలుసుకునే ప్రయత్నం ఏనాడూ కుటుంబ సభ్యులు చేయలేదు. అందుకే అధికారం పోవడంతో కెసిఆర్ రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. దానం నాగేందర్ కావచ్చు...కెకె కుటుంబం కావచ్చు..కడియం కుటుంబం కావచ్చు.. అందరిదీ ఒకటే అనుభవం. ఇందులో ఓ మంచి ప్రయత్నం ఏమంటే కెకె నేరుగా కెసిఆర్‌ను కలసి పార్టీ మారే విషయం చెప్పారు. ఆయన నిజంగానే అభినందనీయుడు. ఈ క్రమంలోనే తెలంగాణలో వలసల రాజకీయం తారాస్థాయిలో ఉంది. అధికార పార్టీలోకి ప్రతిపక్షాల నాయకులు ముఖ్యంగా బీఆర్‌ఎస్ నాయకులు జంప్ చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు జరుగుతున్న పరిణామాలు గులాబీ పార్టీ అధినాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఓ స్థాయి నేతలు వెళ్లడం వేరు... ఇప్పుడు ఏకంగా లోక్‌సభ బరిలో ఉన్న నేతలు వెళ్లిపోవడం మింగుడుపడటం లేదు. కేకే, ఆయన కుమార్తె, కడియం ఆయన కుమార్తె కావ్యలు మూకుమ్మడిగా మరికొందరితో కలిసి చేయి అందుకోవడం తట్టుకోలేక పోతున్నారు. ఇదంతా ఎందుకు జరుగుతుందన్న ఆత్మవిమర్శలు చేసుకోకుండా విమర్శలకు దిగడం ద్వారా బిఆర్‌ఎస్ మరితం పలుచన అవుతోంది. శూన్యం నుంచే సునామీ సృష్టించిన కేసీఆర్ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలకు బెదిరిపోతారా అంటు కెటిఆర్ ప్రశ్నించడం చూస్తే ఆయన ఎంత అవివేకి అన్నది తెలుస్తుంది. రాజకీయాల్లో మన సమయం వచ్చినప్పుడే అడుగులు వేయాలి. వేసిన అడుగులు బలంగా ఉన్నాయా లేదా అన్న విచోణ చేయాలి. లేవంటే అది మన దృష్టి లోపంగా తెలుసుకోవాలి. ఈ నిజాన్ని బిఆర్‌ఎస్ తెలుసుకుంటే మంచిది.

# లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు భారీషాక్

మొదటిపేజీ తరువాయి..

ధించిన పెనాల్టీ, వడ్డీ కలిసి 1700 కోట్ల రూపాయలను తేల్చింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. నేరుగా నోటీసులు ఇవ్వడంపై ఎంపీ వివేక్ తంఖా మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్యగా వర్ణించారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులు గురిచేయడానికి మోదీ సర్కార్ ప్లాన్ చేసినట్టు దుయ్యబట్టారు. దీనిపై చట్టపరంగా ఫైట్ చేస్తామన్నారు. ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల వద్ద ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. గతంలోనూ 2014 నుంచి 2017 వరకు సంబంధించిన ఐటీ వ్యవహారాలపై న్యాయస్థానం తిరస్కరించింది. ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి దాదాపు 135 కోట్ల రూపాయలను రికవరీ చేసుకుంది ఐటీ విభాగం. ఐటీ శాఖ నోటీసులపై కాంగ్రెస్ మండిపడుతోంది. సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆ పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. తమపై ఐటీ చర్యలను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే.. కాంగ్రెస్‌కు ఐటీ నోటీసులు జారీ చేసింది. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1823 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఎన్నికల్లో డబ్బు లేదని ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్న సమయంలో మరోసారి ఐటీ నోటీసులు ఇవ్వడంపై సీనియర్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐటీ శాఖ నోటీసులను నిరసిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిరసనలకు పిలుపునిచ్చింది. శనివారం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు చేపట్టాలని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ. వేణుగోపాల్ పిలుపునిచ్చారు. అన్ని రాష్ట్ర విభాగాలను కోరారు. పీసీసీ ప్రధాన కార్యాలయాల దగ్గర, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయాల దగ్గర ధర్నా చేయాలని అధిష్టానం ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని ఆర్థికంగా దెబ్బతీసేందుకే కేంద్రం ఇలా పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతోందని కాంగ్రెస్ మండిపడింది.

## దానం అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పునరాలోచన

మొదటిపేజీ తరువాయి..

బొంతు రామ్మోమన్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమమెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపిగా పోటీచేస్తే సరికాదని కాంగ్రెస్ భావిస్తోంది. ఇదేఅంశంపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా పోటీ చేస్తే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ గుర్తుపై పోటీ చేస్తే లీగల్‌గా సమస్యలు వస్తాయన్నారు. కాగా, దానం కాంగ్రెస్‌లో చేరడంపై మొదటి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. తనను సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలపడంపై స్థానిక నాయకులు ఏ మాత్రం జీర్ణించు కోలేక పోతున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాకే పోటీ చేయాలని ఆ పార్టీ నేత రాజు యాదవ్ హైకోర్టులో కేసు వేసిన విషయం తెలిసింది. దానం పోటీపై ఆ పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారతదేశంలో భాగమే

మొదటిపేజీ తరువాయి..

అరుణాచల్ ప్రదేశ్ మా భాగమేనన్న మా స్టాండ్‌ను మార్చుకోదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా తన వాదనను కొనసాగిస్తోందని అడిగిన ప్రశ్నకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరుల సమావేశంలో చెప్పారు.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ సోమవారం చైనా వాదనను పునరుద్ఘాటించిన కొద్ది రోజుల తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.చైనాపై విదేశాంగ



మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, అరుణాచల్ ప్రదేశ్ సమస్యపై, చైనా తన నిరాధారమైన వాదనలను ఎన్నిసార్లు అయినా పునరావృతం చేయగలదు. ఎన్ని సార్లు వాదించినా మా పాయింట్ మారదు. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారతదేశంలో భాగమే. ఇంతకు ముందు కూడా, అరుణాచల్‌లో భారత నాయకుల పర్యటనను చైనా వ్యతిరేకించడం అసంబద్ధం, నిరాధారమైనదని భారతదేశం ఒక ప్రకటనలో పేర్కొంది.అరుణాచల్‌ప్రదేశ్‌ను చైనాలో భాగమని చైనా అభివర్ణించిన చైనా వాదన తర్వాత భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సమాధానం ఇచ్చింది. అరుణాచల్‌లో భారత నేతల పర్యటనను వ్యతిరేకిస్తున్నట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి కల్నల్ జాంగ్ జియోగాంగ్ మార్చి 15న ఒక ప్రకటన విడుదల చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లో సెలా టన్నెల్‌ను ప్రధాని మోడీ ఇటీవలే ప్రారంభించారు. ఆ తర్వాత చైనా ప్రకటన వెలువడింది. జిజాంగ్ (టిబెట్‌కు చైనీస్ పేరు) చైనాలో భాగమని, అరుణాచల్‌ప్రదేశ్‌గా పిలవబడే భారత్‌ను చైనా ఎప్పటికీ అంగీకరించదని, దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చైనా పేర్కొంది. ఇలాంటి చైనా వాదనలను భారత్ ఇప్పటికే పూర్తిగా తోసిపుచ్చింది.

# ఫోన్‌ట్యాపింగ్‌లో కేటీఆర్ చిప్పకూడు తినాల్సిందే



మొదటిపేజీ తరువాయి..

ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. తప్పులు చేసినందుకే కొందరు అధికారులు జైలుకు వెళ్లారన్నారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటి కైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటన్నారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారన్నారు. వంద రోజులపాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల 4వ తేదీన, రెండో నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన వారందరినీ కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన ఇంటికి వచ్చి కలుస్తున్న ప్రజల సమస్యలు విని.. పరిష్కరిస్తు న్నామన్నారు. గత ప్రభుత్వం ఓట్లు వేసిన ప్రజలను బయట పెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్ రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు. పదేళ్లుగా మోదీ ప్రధానిగా ఉండి మహబూబ్ నగర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. ఏం ముఖం పెట్టుకుని మహబూబ్ నగర్ లో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాల్మీకి బోయల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి హామీ ఇవ్వడం లేదన్నారు. వీరంతా మంత్రి పొన్నంతో కూర్చుని సమస్యలు చర్చించాలని అన్నారు.

## మడగాస్కర్‌లో తుఫాను బీభత్సం

### తుఫాన్ ఉగ్రరూపానికి 14 మంది మృతి

మడగాస్కర్,మార్చి29: ద్వీప దేశమైన మడగాస్కర్‌లో గమనే తుఫాను బీభత్సం సృష్టించింది. తుఫాన్ సృష్టించిన ఉగ్రరూపానికి 14 మంది మృత్యువాత పడగా.. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. పలువురు గల్లంతు కావడంతో పాటు.. ఇంకొందరి ఆచూకీ కూడా లభించనట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పలు వంతెనలు కూలిపోయాయి. ఇక తీవ్రమైన వరదలు కారణంగా భారీ నష్టం కూడా జరిగినట్లు తెలుస్తోంది. 2024లో ఇదే అది పెద్ద తుఫాన్‌గా భావిస్తున్నారు. అప్రమత్తమైన అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.గమనే తుఫాన్ బుధవారం ఉదయం మడగాస్కర్‌లోని ఉత్తర కొనపై ల్యాండ్‌ఫాల్ దగ్గర తీరం వీడింది. గంటకు సుమారు 150 కి.మీ నుంచి 210 కి.మీ వేగంతో గాలులు వీచినట్లుగా తెలుస్తోంది. భారీ ఈదురుగాలులతో పాటు కుండపోతగా వర్షం కురిసింది. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం బాగా జరిగినట్లుగా మడగాస్కర్ నేషనల్ ఆఫీస్ ఫర్ రిస్క్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురువారం తెలిపింది.

## కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది

మొదటిపేజీ తరువాయి..

తాను బీఆర్‌ఎస్ నుంచి సొంతగూటికి చేరుతున్నట్లు కెకె ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. ఆయన కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇటీవల వారితో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి తిరిగిరావాలని ఆహ్వానించారని చెప్పారు. దీంతో 84 ఏండ్ల వయసులో తిరిగి సొంత ఇంటికి వెళ్లాలన్న ఆలోచన తనకు కూడా కలిగిందని కేకే అన్నారు. బీఆర్‌ఎస్‌లో తనకు సముచిత గౌరవం దక్కిందని, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తనకు గౌరవం ఇచ్చారని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా తనను బాగా చూసుకున్నారని అన్నారు. తాను, తన కుమార్తె, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్‌లోకి వెళ్లాలన్న ఆలోచనతో ఉన్నామని చెప్పారు. తన కుమారుడు విప్లవ్ బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పాడని వెల్లడించారు. కేకే నిన్న బీఆర్‌ఎస్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటానని కేకే తెలిపారు. రేపు ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారు. కేకే కాంగ్రెస్ పార్టీలో చేరనుండటంతో ఒక్కసారిగా రాష్ట్రంలో కలకలం ప్రారంభమైంది. ముందుగా ఆయన కుమార్తె విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరతారని.. ఆమె చేరిన తర్వాత కేకే పార్టీ మారే అవకాశం ఉందంటూ తొలుత ప్రచారం జరిగింది. కానీ ఆమె కంటే ముందుగానే రేవంత్‌తో కేకే భేటీ అవడం గమనార్హం. కాంగ్రెస్‌లో చేరడంపై కేశవరావు తాజాగా ప్రకటన చేశారు. కాంగ్రెస్ తనకు సొంత ఇల్లులాంటిదని చెప్పారు. తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారని.. తాను కూడా తన సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతానని స్పష్టం చేశారు. 53ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. బీఆర్‌ఎస్‌లో తాను పని చేసింది కేవలం పదేళ్లు మాత్రమేనని తెలిపారు. తెలంగాణ కోసమే బీఆర్‌ఎస్‌లో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చిందన్నారు. తాను మొదటిసారి కాంగ్రెస్ రెండో ప్రాధాన్యత ఓట్లతోనే రాజ్యసభకు ఎన్నికయ్యానని కేశవరావు తేల్చిచెప్పారు. తాను పుట్టింది, పెరిగింది, కాంగ్రెస్‌లోనేనని... ఆ పార్టీలోనే చనిపోవాలని అనుకుంటున్నానని చెప్పారు. తాను బీఆర్‌ఎస్‌కు ఇంకా రిజైన్ చేయలేదన్నారు. తన కూతురు కాంగ్రెస్‌లో చేరిన రోజు.. తాను ఆ పార్టీలో చేరట్లేదన్నారు. కాంగ్రెస్‌లో చేరే తేదీ ఖరారు అయిన తర్వాత తానే చెబుతానని అన్నారు. తన కుమారుడు మాత్రం బీఆర్‌ఎస్‌లోనే ఉండాలని అనుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చిందని, ఈ నిజాన్ని ఎవరూ కాదనలేరని బిఆర్‌ఎస్ రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్న మాజీ సీఎం కేసీఆర్ స్లోగన్‌తోనే ఇన్నాళ్లు బీఆర్‌ఎస్‌లో ఉన్నానని చెప్పారు. నిజానికి తెలంగాణ రాగానే ఆనాటి టిఆర్‌ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని చెప్పిన మాట కూడా వాస్తవమని అన్నారు. శుక్రవారం నాడు తన నివాసంలో కేశవరావు మీడియాతో మాట్లాడుతూ... 85 ఏళ్లున్న తాను 55 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్‌గా, నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ తనకు చాలా ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కొంత ఆలస్యం చేయడం వల్ల ఆ పార్టీతో తనకు కొంత తేడా వచ్చిందని కేశవరావు చెప్పారు. తెలంగాణ గురించి కేసీఆర్ ఆలోచించక ముందే తాము ఆలోచించామని అన్నారు. తన కొడుకు విప్లవ కుమార్ కోరిక మేరకు ఆనాడు టీఆర్‌ఎస్‌లో చేరినట్లు చెప్పారు. చాలా బాధతో తాను ఆనాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. పాటలు, ధర్నాల వల్లనో తెలంగాణ రాలేదన్నారు. పార్లమెంట్‌లో ఫైట్ చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ ఓటమికి కేసీఆర్ కారణం తెలుసుకోని.. పార్టీని సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన కుటుంబం పార్టీని నడుపుతుందన్న మెసేజ్ ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసిందని చెప్పారు. యువకులను ముందు పెట్టీ బీఆర్‌ఎస్ పార్టీని నడిపించాలని చెప్పారు. 13 ఏళ్ల తీర్థయాత్ర తర్వాత తాను తిరిగి సొంత ఇంటికి చేరుకునే సమయం వచ్చిందని వివరించారు. తన కూతురు శనివారం కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు ప్రకటించారు. రాజకీయ అవకాశవాదంతో తాను పార్టీ మారట్లేదన్నారు. తెలంగాణ ఇస్తే బీఆర్‌ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ ఆ నాడు చెప్పారని.. కానీ మాటమీద ఎందుకు నిలబడలేదని ప్రశ్నించారు. విలీనం చేయకపోవడం కూడా పార్టీ మారాలన్న నిర్ణయానికి ఓ కారణమని చెప్పారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. కేసీఆర్‌ను కూడా ఇండియా కూటమిలో చేరమని సలహా ఇచ్చానని అన్నారు. బీఆర్‌ఎస్ విషయంలో తాను తప్పు చేస్తే మన్నించాలని కోరారు. తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని.. మళ్లీ ఎన్నికలొచ్చిన తర్వాత కాంగ్రెస్ నుంచి పోటీ చేయమంటే చేస్తానని కేశవరావు తెలిపారు. ఇదిలావుంటే ఉదయం కె తనకూతురుతో కలసి సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. పార్టీల చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మరోవైపు మాజీమంత్రి, ఎమమెల్యే కడియం శ్రీహరిని పార్టీఓకి రావాల్సిందిగా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ ఆహ్వానించారు. ఉదయం ఆమె మల్లురవి తదితర నేతలతో కలసి కడియం ఇంటికి వెళ్లారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేయబోతున్నారు. కాంగ్రెస్ నేతలు వచ్చి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఆమె ఇప్పటికే వరంగల్ లోక్ సభకు బిఆర్‌ఎస్ నుంచి పోటీచేయబోవడాన్ని విరమించుకున్నారు. కడియం శ్రీహరి ఇటీవల బిఆర్‌ఎస్ పై వచ్చిన అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ వంటివి పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. కడియం కుటుంబం పార్టీ మార్పు బిఆర్‌ఎస్ పార్టీకి ఓ ఎదురు దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన అనుయాయులు, కార్యకర్తలతో చర్చించి పార్టలో చేరుతానని శ్రీహరి ప్రకటించారు. లోక్ సభ ఎన్నికలకు ముందే కేసీఆర్ కు మరో భారీ షాక్ తగిలింది. వరుసపెట్టి ఒక్కో కీలక నేత కారు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి ఎంపీ కె. కేశవరావు రాజీనామా చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన బీఆర్ఎక్ పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. దీంతో పాటుగా కేసీఆర్ కుటుంబంపై కూడా కేకే కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు కె. కేశవరావు గురువారం అధికారికంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరుబోతున్న ఆయన కేసీఆర్ కుటుంబంపై పలు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం టీఆర్‌ఎస్ కంటే ముందే తెలంగాణ కోసం ఆలించించిందని వెల్లడించారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఫోరం ఫర్ ముందే ఆలోచనలు చేసిందని గుర్తుచేశారు. బాగారెడ్డి చైర్మన్ గా సీఎఫ్ టీ ఏర్పాటు జరిగిందని.. అప్పుజే 42 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని సోనియాకు లేఖ రాశారని గుర్తు చేశారు.

# మాడు పగిలే ఎండలు..

మొదటిపేజీ తరువాయి..

మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ తెలిపింది. ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో రాష్ట్రంలో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒకటిన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశముందని వెల్లడించింది. 2న ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది.

# కేసీఆర్‌ను వెన్నాడుతున్న పాపాలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన స్పష్టం చేశారు. దేవుడిపేరుతో అక్రమాలు,అ వినీతికి తెగించారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాల వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే వర్షం.. వర్షం అంటే కాంగ్రెస్ పార్టీ అన్నట్లుగా ఉండేదని... కానీ కేసీఆర్ పాలనలో అలా లేదని చెప్పారు. ఎండిన పంటలను చూస్తుంటే ఏడుపు వస్తోందన్నారు. ఇక దేవుడి పేరు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సర్వనాశనం చేశారంటూ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. మా జిల్లాను నాశనం చేసి మళ్లీ ఏ మొఖం పెట్టుకోని నల్గొండ వస్తారంటూ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారులతో సైతం పాపపు పనులు చేయించారన్నారు. దీంతో ఆ పాపంలో భాగస్వామ్యులైన అధికారులు నిద్రపోవడం లేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికి ఇండ్లు ఇచ్చామని.. అయితే కేసీఆర్ ఎవరికి ఇండ్లు ఇచ్చారో ఎవ్వరికీ తెలియదంటూ కోమటిరెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితబంధు, సీఎంఆర్ఎఫ్‌పై కమిషన్లు సైతం దండుకున్నారని గుర్తు చేశారు. అలాగే యాదగిరి గుట్టలో స్కాం జరిగిందని.. దీనిపై లోక్‌సభ ఎన్నికలు పూర్తైన తర్వాత విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే యాదాద్రి పేరు మళ్ళీ యాదగిరి గుట్టగా మారుస్తామని.. అయితే ఇది ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత దీనిపై ప్రభుత్వం జీవో జారీ చేస్తుందన్నారు. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు రహదారి కోసం ఆ ఊళ్లోని నివాసాలను సైతం కూల్చారని ఆరోపించారు.

రూ. 2 వందల కోట్లు ఖర్చు చేస్తే ఆలేరు ప్రాజెక్ట్ పూర్తయ్యేదని.. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఏ రాష్ట్రంలో చూడలేదని తెలిపారు. అయితే కేసీఆర్ ఫక్తు రాజకీయ నాయకుడయ్యారని ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభివర్ణించారు. దాంతో ఆయన ప్రతీది రాజకీయ చేశారని విమర్శించారు. యాదగుట్టలో చేసిన పాపాలే కేసీఆర్‌కు తగిలిందని.. అందుకే బీఆర్‌ఆర్ పార్టీ ఖాళీ అవుతుందని.. ఆ క్రమంలోనే ఆయన మైండ్ బ్లాంక్ అయి ఏదేదో మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు.రైతు బంధు 97 శాతం మంది రైతులకు పడ్డాయని మాజీ మంత్రి హరీష్ రావు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ లేదని.. అందుకే టికెట్ ఇచ్చినా వద్దు అని ప్రకటిస్తున్నారని చెప్పారు.

అయితే మేము గేట్లు తెరవలేదని.. కానీ మా పార్టీ గేట్లు పగలకొట్టి మరీ వచ్చి చేరుతున్నారని తెలిపారు. ఇక బీఆర్‌ఎస్ పార్టీలో ఒక్కరూ కూడా మిగలరని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. కొత్త వాళ్లకు టికెట్ ఇవ్వడమంటే.. గెలిచే వాళ్లకు ఇస్తున్నారని.. అంతేకానీ.. పాత వాళ్లకు అన్యాయం చేయడం లేదని చెప్పారు. హైదరాబాద్ లాంటి లోక్‌సభ స్థానంలో గెలిచే బలమైన అభ్యర్థినే బరిలో నిలుపబోతున్నట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియాతో



చిట్‌చాట్ సందర్భంగా కెటిఆర్‌ను సుమోటోగగా కేసు పెట్టి అరెస్ట్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్లపై దాడులు జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్‌మెంట్ టీంలు సినిమా హాళ్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్ల కు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్టీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బడ్జెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమాను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగు తోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఇక పనిలో పనిగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయ పడుతున్నట్టు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలిపారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామంతా ఉన్నామన్నారు. హైదరాబాద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

# గెలిపించండి.. ఆపద వస్తే అండగా ఉంటా



మందమర్రి , మార్చి 29(ప్రజాజ్యోతి) :

సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్సిఐ, సిమెంట్ కంపెనీ ల లో పని చేస్తున్న అసంఘటిత కార్మికుల సమస్యల గురించి తెలిసిన స్థానికులను పార్ల మెంట్ లో ఇప్పటి వరకు ఎవరినీ చూడలేదని, రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే అండగా ఉంటానని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ఆయన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో కలసి సింగరేణి హై స్కూల్ మైదానం, మందమర్రి మార్కెట్, కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఏరియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. కాకా వెంకటస్వామి హైదరా బాద్ నుంచి వచ్చిన వారని, వారి కుటుంబం వంద పరిశ్రమలకు, రూ. 50 వేల కోట్ల ఆస్తులకు అధిపతి అని అన్నారు. దేశంలో అత్యం త సంపన్న కుటుంబాలలో వివేక్ వెంకట స్వామి తొమ్మిదవ స్థానంలో ఉంటారని అన్నారు. తాను గోదావరిఖని ప్రాంతానికి చెందిన మాజీ సింగరేణి కార్మికుడినని, సింగరేణి కార్మికులకు ఏదైనా ఆపద వస్తే కాపాడాలనే ఆలోచన ఉంటు ందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అని అన్నారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ.. డబ్బులు ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేసి డబ్బులు సంపాదించాలనే ఆశ తప్ప ప్రజాసేవ చేయాలనే తపన ఉండదన్నారు. గత 50 సంవత్సరాల నుండి గడ్డం కుటుంబం నుం చి వచ్చిన వ్యక్తులు పెద్దపల్లి పార్లమెంట్ పరిధి నుండి ఎమ్మెల్యే ఎంపీ మంత్రులుగా పనిచేస్తూ వస్తున్నారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధి నుండి ఆగర్భ శ్రీమంతునికి, భూగర్భంలో కష్టాలు ఎదుర్కొన్న కార్మికునికి మధ్య జరుగు తున్న పోటీ అని, గని కార్మికుల కష్టాలు గడ్డం కుటుంబానికి తెలియదని ఇది ప్రజలు గమనిం చాలని అన్నారు. గడ్డం కుటుంబానికి నిజాయితీ చిత్తశుద్ధి ధైర్యం ఉంటే జనరల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కొప్పుల ఈశ్వర్ ను



గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మైక్రో డొనేషన్ కార్యక్రమం ప్రారంభం

నిర్మల్ మార్చి 29 ( ప్రజాజ్యోతి )



అబ్ కీ బార్. చార్ సౌ పార్. అంటూ బిజెపి నాయకులు మండల అధ్యక్షులు పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అందరూ వారికి తోచినంతగా పార్టీకి డొనేషన్ చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు, అలాగే దేశ వ్యాప్తంగా నినదిస్తున్న భారతీయ జనతా పార్టీ. ట్రిబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్ని కలకు సిద్ధమైంది. పార్టీ నేతలతో, నాయకులతో ఎన్నికల ప్రచార వ్యూహాలపై కమలనాథుల తో నిర్మల్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాల యంలో కీలక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ భారీ మెజార్టీతో కైవసం చేసుకునే లక్ష్యంతో నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితు లు, బూత్ లెవల్ కో ఆర్డినేషన్, కొత్త, పాత నేతల మధ్య సమన్వయం పెంపొందించడంపై ఫోకస్ చేయాలని. ప్రస్తుతం ఉన్న పరిణామాలను అనుకూలంగా మలుచుకోవడం తో పాటు గెలుపు కోసం ఎలాంటి కార్యాచరణతో కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామన్న భావన ప్రజల్లో ఉందని, కాంగ్రెస్ వైఫల్యాలే ప్రచార అస్త్రాలు అవుతు న్నాయని,అలాగే సభలు, సమావేశాల కంటే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రధాని మోదీ పథకాలతో పొందుతున్న ప్రయోజనాలను వివరించాలని, ప్రతి ఓటర్‌ను బీజేపీ కార్యకర్తలు కలవాలని నియోజక వర్గ నాయకులకు , నేతలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెం ట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ రావుల రామనాథ్, మైక్రో డొనేష న్స్ అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ సామ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమే రాజు, మైక్రో డొనేషన్స్ నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ కోరుపల్లి శ్రావణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమల్నయన్, దళిత మోర్చ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, బిజెపి సీనియర్ నాయకులు కొ మ్ముల వినాయక రెడ్డి మరియు భూపతిరెడ్డి, బిజెపి మైక్రో డొనేషన్స్ కొండా జి శ్రావణ్, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ శ్రీ రామోజీ నరేష్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ , ఆడెపు సుధాకర్, నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి బర్కుం ట నరేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# రివైజ్డ్ హెచ్ఎమ్ఐఎస్ పోర్టల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు ఎస్ టి ఐ, ఆర్.టి.ఐ నమోదుపై శిక్షణ.

నిర్మల్ మార్చి 28( ప్రజాజ్యోతి )



బుధవారం రోజు స్థానిక టీఎన్జీవో భవన్లో రివైజ్డ్ హెచ్ఎంఐఎస్ ( హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) పోర్టల్ లో హెచ్ఐవి ,ఎయిడ్స్ మరియు ఎస్ టి ఐ / ఆర్.టి.ఐ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజు మాట్లాడుతూ హెచ్. ఐ.వి ఎయిడ్స్ మరియు ఎస్ టి ఐ / ఆర్.టి.ఐ కి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు హెచ్ఎం ఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు. తర్వాత జిల్లాలో జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించడానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. క్షయ వ్యాధి గురించి క్షయ వ్యాధి నివారణకు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. తర్వాత క్షయ నివారణ మరియు నియంత్రణలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది . జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు రాజశేఖర్, సతీష్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రాజేం దర్, కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్, జిల్లాలోని వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, జిల్లా డాటా మేనేజర్ నిత్యం మరియు గంగాధర్ ,పర్యవేక్షక సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఏఎన్ఎం లు , ఐసిటిసి కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా



మందమర్రి , మార్చి 29(ప్రజాజ్యోతి) :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించాలని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణం 19వ వార్డ్ విద్యానగర్ కాలనీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, తనకు అవకాశమిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకగా నిలుస్తానని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు

# బాధిత కుటుంబానికి పరామర్శ



మందమర్రి , మార్చి 29(ప్రజాజ్యోతి) :

మందమర్రి పట్టణం అంగడి బజార్ కు చెందిన మర్రి కుమార్ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు..

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

నేరడిగొండ మార్చ్ 29 ( ప్రజా జ్యోతి ) :





మండలంలోని జామా మసీదులో రంజాన్ నెల ఉపవాస పర్వదినాలను పురస్కరించుకొని శుక్రవారం మండలం లోని మైనార్టీ ప్రతినిధులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నడని మైనార్టీ ప్రతినిధులు పేర్కొన్నారు, అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇఫ్తార్ విందును పురస్కరించుకొని మాట్లాడుతూ, నెల రోజుల పాటు తమ గ్రంథమైన ఖురాన్ పఠనంతో, కఠినమైన కఠోర ఉపవాస దీక్షలతో మానవాళి శ్రేయస్సు కోసం,అల్లా ఎన్నో



నియమనిష్టలను చూపాడని, అవి అన్ని ఖురాన్ గ్రంథము లో స్పష్టంగా పొందు పరిచారని,అందరూ సోదర భావంతో నేల రోజులపాటు ప్రతిరోజు ఒక పండగ వాతావరణం లో ఇఫ్తార్ విందులు కొనసాగడం మానవ సంబంధాలను మర్చిపోకుండా ఉపయోగపడతాయని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ఎంపీపీ రాథోడ్ సా జన్, నేరడిగొండ వి డి సి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి, మైనార్టీ లీడర్ స ద్దాం, రాథోడ్ సురేందర్, ప్రతాప్ సింగ్, మాజీ సర్పంచ్ పెంట వెంకట రమణ,పార్టీ మండల నాయ కులు,కార్యకర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నేరడిగొండ మార్చ్ 29 (ప్రజా జ్యోతి ) :



మండలంలోని రాజుల తండా గ్రామానికి చెందిన మాలి నూర్ సింగ్, (60 ) శుక్రవారం తన వ్యవసాయ భూమిలో పురుగుల మందు త్రాగి మృతిచెందాడని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు, ఎస్సై కథనం ప్రకారం మృతునికి ఇద్దరు భార్యలు మొదటి భార్య కుమారుడైన అంకుష్, కి వివాహమై వేరే కాపురం ఉంటున్నారు, ప్రతిరోజు తండ్రితో ఆస్తిలో వాటా అడగడం, రోజు వారి వేధింపులకు గురి చేశాడని కుమారుడి వేధింపులు తట్టుకోలేక చాలా సందర్భాలలో గ్రామ పెద్దలతో కౌన్సిలింగ్ ఇప్పిచ్చి నప్పటికీ కుమారునిలో మార్పు రాక విసిగి వేసారి తన చేనులో పురుగుల మందు తాగి చనిపోయాడని తెలిపారు, మృతుడుని శవ పంచనామా కోసం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

15 వ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట డివిజన్ మహాసభల్లో సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ కేరళ రాష్ట్రం త్రివేండ్రం ప్రాంతంలో డిసెంబర్ 29,30,31 రోజుల్లో ఏర్పడిందన్నారు శుక్రవారం నుండి ఇప్పటివరకు నిరంతరం విద్యార్థుల కోసం పనిచేస్తుందన్నారు, రాష్ట్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహించిందన్నారు, కాస్మోటిక్ మేస్ ఛార్జీలు పెంచాలని పోరాడుతుంది అని అన్నారు దేశంలో శాస్త్రీయ విద్య కావాలనీ లక్ష్యంగా పెట్టుకొని దానికోసం నిరంతరం పోరాడుతుందన్నారు ఈ గత మహాసభ నుండి ఇప్పటివరకు అనేక పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించిందన్నారు. ఈ మహాసభల్లో నూతన కమిటీ గా 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ కమిటీ లో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా చెప్పాల సంతోష్ కొండం సంజీవ్ కుమార్ ఉపాధ్యక్షులుగా షారుక్ ఖాన్ అరుణ్ సహకార్యర్శులుగా గ్యార వంశీ వినోద్ మరియు కమిటీ సభ్యులుగా మణికాంత్ తేజ అభిషేక్ నవదీప్ తో నూతన కమిటీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రకటించాడు ఈ నూతన కమిటీ భవిష్యత్తులో అనేక పోరాటం నిర్వహించి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు.

# అట్టహాసంగా ఆధ్యా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :



విద్యార్థులు విద్యతో సమాంతరంగా అన్ని రంగాల్లో రాణించాలని సిద్దిపేట అర్బన్ మండలం ఎంఈఓ యాదవ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆద్య పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యా పాఠశాల యాజమాన్యం మాధ విలత రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా అనుపమ, సౌజన్య లు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారి యోగక్షేమాలతో పాటు వారి మానసిక పరిస్థితిపై కూడా తల్లిదండ్రులు ఎప్పటి కప్పుడు దృష్టి సారించాలని అన్నారు. సంస్కృతి, సంప్ర దాయాలకు పిల్లలను అలవాటు చేయాలన్నారు. చిన్నారులు విద్య పట్ల భయం లేకుండా విద్యను ఇష్ట పడి అభ్యసనం చేసే పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు కల్పించాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాల కు చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయు ం, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీ లక్ష్యంగా కృషి చేస్తాం



చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు

మెదక్ పార్లమెంటు లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

బిసీ బిడ్డను పార్లమెంట్ కు పంపేందుకు ప్రతీ కార్యకర్త సాయశక్తులా కృషి చేయాలి

చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తున్న నీలం మధు

దౌల్తాబాద్/ రాయపోల్ మార్చి 29 (ప్రజా జ్యోతి):

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. లోక్ సభ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. దివంగత నేత స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి కుమారుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేతగా స్వర్గీయ ముత్యం రెడ్డి ఫ్యామిలీకి ప్రజల్లో ఆదరణ, ప్రాధాన్యత ఉన్నదన్నారు. రాష్ట్రంలో అధికారం పొందినట్లే, దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదన్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త నీలం మధు విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, కాశబోయిన భాస్కర్,నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంగల్ రావు,గణేష్,సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి కీ ఎంపికైన జిల్లా క్రీడాకారులు

నేరడిగొండ మార్చ్ 29 (ప్రజా జ్యోతి )

గత పదిహేను రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ లో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలికలరాష్ట్రస్తాయి పోటీలో ఉత్తమా ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులు, నేరడిగొండ కేజీబీవీ లో చదువుతున్నా విద్యార్థినిలు శ్రీలేఖ, అర్పిత, అరుషి, లు బాలుర విభాగం లో గతవారం నల్లగొండ జిల్లా లో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్తాయి పోటీలో ఆదిలాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానం పొంది,ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకా రులు డి వెంకటేష్, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బి ఇచ్చోడ, టీ ఇంద్రజీత్, ఎస్సార్ డీజే స్కూల్ ఆదిలా బాద్, ఈ క్రీడాకా రులు వచ్చేనెల 2 వరకు మహారాష్ట్ర లోని ఔరాంగబాద్ లో జరిగే సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటున్నారని, వీరు తెలం గాణ జట్టు తరుపున ఆడానున్నట్లు సాఫ్ట్బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల సందర్బంగా సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గోడం జ్యోతిరామ్, అసోసియేషన్ సభ్యులు తిరుమల్లేస్,నాగరాజు, మెహన్,రాధే శ్యామ్, క్రీడాకా రులకు విజయంతో రావాలని అభినందనలు తెలిపారాని పేర్కొన్నారు.



# తెలంగాణాలో డబల్ డిజిట్ సీట్లు గెలుస్తాం




## తెలంగాణలో మోడీ ప్రభంజనం మొదలైంది.

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

మహబూబ్ నగర్ మార్చి 29 (ప్రజాజ్యోతి బ్యూరో )

తెలంగాణలో మోడీ ప్రభంజనం ప్రారంభమైంది డబల్ డిజిట్ సీట్లు గెలుస్తామని బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు కిషన్ రెడ్డి అన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రం లోని సుదర్శన్ కన్వెన్షన్ లో ఎర్పాటు చేసిన పార్లమెం ట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో డీకే అరుణ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ దేశా నికి ఎవరు ప్రధాని కావాలో ప్రజలు నిర్ణయించుకు న్నారని,కనుచూపు మేరలో కూడా మోడీకి ప్రత్యా న్మయం కనిపించడం లేదు, ఈసారి 400 సీట్ల గెలు పు ఖాయమని అందులో పాలమూరు తప్పక ఉంటుం దని ఆశిస్తున్నాన న్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ పాలన పై ప్రజలు, నాయకుల్లో నిరాశ నిస్పృహ మొదలైం దని, నాలు గు అంశాలు, రంగాల అభివృద్దే అజెం డాగా తీసు కొని ముందుకు వెళ్తున్నామని 1.రైతంగం కోసం పెట్టుబడి సాయం, ఎరువుల్లో సబ్సిడీ, మద్దతు ధరలు ఇలా అన్ని రకాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2. రాష్ట్ర ప్రభుత్వం తెలంగా ణాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి, కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాఅందిస్తామన్నారు. పాలమూ రు, నాగారకర్నూల్ సీట్లు తప్పక గెలుస్తా మని ధీమా వ్యక్తంచేశారు. వచ్చే నెల రోజులపాటు ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. తాను ఏ పని చేసిన నేను పాలమూరు నుంచే ప్రారంభిస్తున్నానన్నారు.

# మాదిగలను అడుగడుగునా అనచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన మాదిగల స్థానం ఎక్కడ ?

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం అంటూనే మాదిగలకు వెన్నుపోటు

గద్వాల్ (ప్రజాజ్యోతి) మార్చి 29:



జోగులాంబ గద్వాల్ జిల్లా బహుజన సేన గద్వాల జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ,పెద్దపల్లి, వరంగల్, ఎంపీ సీట్లు మాదిగలకే కేటాయించాలి.తెలంగాణ రాష్ట్రం లోని అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించనీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాటల్లో అన్ని కులాలకు సమన్యాయం చేస్తానని హామీ ఇవ్వడమే తప్ప చేతల్లో ఏమాత్రం పనితనం అనేది లేదు 20 లక్షల జనాభా కలిగిన మాల సామాజిక వర్గానికి కేమో రెండు ఎంపీ సీట్లు, 60 లక్షల జనాభా కలిగిన మాదిగలకేమో ఒక్క సీటు కూడా లేదా మీకు సిగ్గు అనిపిస్తే లేదా రేవంత్ రెడ్డి. వరంగల్ ఎంపీ సీటు మాదిగలకు ఇస్తారని మీ పార్టీ నాయకులు అనేక మీటింగ్లలో చెబుతున్నారు,ఇప్పుడేమో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ ఇస్తు న్నారని వార్తలు వస్తున్నాయి ఇదెక్కడి న్యాయం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ నడిచిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు ఇవ్వకపోగా మీరు ఇచ్చిన కార్పొరేషన్ చైర్మన్ లలో కేవలం ఒక్క కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వడం జరిగింది రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లో మాదిగలంతా ఏకతాటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు. మీరు ఇస్తున్న ప్రతి హామీ మాటల వరకే ఉన్నాయి కానీ ఏమాత్రం ప్రజలకు న్యాయం అనేది అనిపిస్తలేదు ఇప్పటికైనా గుర్తుంచుకొని మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించి మరియు ప్రజలకు అందరికి కూడా న్యాయం చేయాలి నా యొక్క డిమాండ్.

# టోర్నమెంట్‌లు యూత్‌కు బూస్టప్లాంటివి డికే అరుణ

- టోర్ని విజేతగా డీజే రాజు టీమ్
- లీగ్ ట్రోఫీ, నగదు బహుమతులు అందజేసిన అరుణ

మహబూబ్ నగర్ మార్చి 29 ( ప్రజాజ్యోతి బ్యూరో )

క్రీడా పోటీలు యువతలో మరింత ఉత్సాహన్ని నింపుతాయని మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. శుక్రవారం పార్లమెంట్ పరిధిలో దొడ్లోన్ పల్లిలో ని ఏమెఫ్ సీ ఏ మైదానం లో మహబూబ్ నగర్ బంజారా ప్రీమి యం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు పోటీలలో పాల్గొని విజేతలైన జట్టు సభ్యులకు లీగ్ ట్రోఫీతో పాటు నగదు బహు మతులు అందజేశారు. విజేతలైన జట్టు సభ్యులకు అభినం దనలు తెలిపారు. వారం రోజుల సాగిన మహబూబ్ నగర్ బంజారా ప్రిమియర్ లీగ్ లో డీజే రాజు టీమ్ జట్టు విజేతగా నిలిచింది. 7/11 టీమ్ పై 41 పరుగుల తేడాతో డీజే రాజు టీమ్ విజేత గా నిలవగా.. 7/11 టీమ్ రన్నరప్ గా నిలిచింది. విజేత నిలిచిన డీజే టీమ్ కట్టుకు టోర్ని కప్ తో పాటు 50 వేల నగదు బహు మతి, రన్నరప్ టీమ్ కు కప్ తోపాటు 30 వేల నగదు బహు మతి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ యు తలో ఇలాంటి టోర్న మెంట్ లు మరింత ఉత్సహ న్ని ఇస్తాయి, గ్రామీణ ప్రాంత క్రీడా కారులను ప్రోత్సహిం చేందుకే ఖేలో ఇండి యా అనే పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిం దన్నారు. ప్రతి యువకుడు ఈసారి అలో చించి ఓటు వేయాలని కోరారు.




# బిజేపి నుండే దేశాన్ని విముక్తి చేయాలి

: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్




మహబూబ్ నగర్ మార్చి ( ప్రజా జ్యోతి బ్యూరో )

బిజేపి నుంచి విముక్తి పొందిన దేశం గా భారత దేశాన్ని మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసిరావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కేం ద్రంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన సిపిఐ పార్లమెంటు మండల కార్యద ర్శుల ముఖ్య సమావేశంలో మహబూ బ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రసం గించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల సహకారం తో కనిపించే శత్రువుతో పోరాడి ఘనమైన విజయాన్ని సొంతం చేసుకున్నాం కానీ, ఈ పార్లమెంటు ఎన్నికల్లో కనిపించని శత్రువుతో యుద్ధం చేయబోతున్నట్టు ఆ యన స్పష్టం చేసారు. మనందరి సమిష్టి కృషితో స్వే చ్ఛా యుత వాతావరణంలో ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సమస్యలకై గొంతెత్తి మాట్లాడా ల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని వర్గాలు ఏకం కావాలి అని ఆయన పేర్కొన్నారు. అంత కు ముందు ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ మీ ద్వా రా ఏ సమస్య మా దృష్టికి వచ్చినా ఆ సమస్య పరిష్కా రానికి సత్వరమే కృషి చేస్తాం అని ఆయన హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నర్సింహా, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు బుద్దారం సుధాకర్ రెడ్డి, బి రాఘవేందర్, ఉమ్మ డి జిల్లా సిపిఐ కార్యదర్శులు కొండన్న, విజ య రాములు, బాలకిషన్, పర్వతాలు, పల్లె నర్సింహులు తదితరులు పాల్గొన్నారు


# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది : ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ మార్చి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )




ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్ రెడ్డి అన్నా రు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాల్ లో హన్వాడ మండలం , ఇబ్రహీంబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తూ, పదవీ విరమణ పొందిన సైన్స్ ఉపాధ్యా యు రాలు మూల మల్ల లక్ష్మి పదవీవిరమణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు అనం తరం ఆయన మాట్లాడుతూ, లక్ష్మి ఉపా ధ్యాయురాలుగా ఎన్నో వేల మంది విద్యార్థులకు ఆమె విద్యా బుద్ధులు నేర్పారని, చాలా మంది ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి సమాజానికి చేసిన గొప్ప సేవ అని, సమా జంలో ఏ వృత్తికీ లేని గౌరవం కేవలం ఉపాధ్యాయ వృత్తికే ఉంటుందని, గురువు స్థానంలో ఉంటూ ఎందరినో ఉన్నత శిఖరా లను చేరుకొనేందుకు సహకరించిన ఉపాధ్యా యుల జీవితాలు ఎంతో ధన్యమైనవని ఆయ న తెలిపారు . ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్ష వర్ధన్ రెడ్డి, వి.మనో హర్ రెడ్డి, రఘురామిరెడ్డి, హన్వాడ మం డల ఎంపిపి బాలరాజు, నారాయణ గౌడ్, శ్రీరాములు, వీరేం దర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంతూరు సత్యనారాయణకు సన్మానం



తొగుట మార్చ్ 29( ప్రజాజ్యోతి ):

గురువారం సిద్దిపేట బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో తొగుట మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన మంతూరు సత్యనారాయణ సిద్దిపేట కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు గత సంవత్సరం 2022-23ఎన్నికల్లో మొదటిసారి , 2024-25 లో ఎన్నికల్లో సంవత్సరానికి గాను రెండోసారి భారీ మెజారిటీతో గెలుపొందారు తొగుట మండల పరిధిలోని మారుమూల గ్రామమైన బంజరుపల్లిలో 1966లో సామాన్య మధ్యతరగతి వ్యవ సాయ కుటుంబానికి చెందిన మంతూరి లింగయ్య సత్య మ్మ దంపతులకు మూడవ కుమారుడుగా జన్మించారు వెంకట్రావు పేటలో ప్రాథమిక విద్య అభ్యసించారు అనంతరం దుబ్బాక బీసీ హాస్టల్ లోనుండి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల దుబ్బాక లో 10వ తరగతి ,దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డియట్ సిద్దిపేట్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు హైదరాబాద్ లోని పడాల రామ రెడ్డి లా కళాశాలలో లా పట్టా పొందారు మొదటినుంచి సమాజ సేవ సంకల్పంతో 1988లో గ్రామంలో భగత్ సింగ్ యువజన సంఘం స్థాపించి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారు 2013లో నూతనంగా ఏర్పడిన బంజేరి పల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నిక య్యారు తమ గ్రామానికి చెందిన సత్యనారాయణ న్యా యవాది పలుఉన్నత పదవులు పొంది యువతకు మార్గ దర్శిగా నిలువడం తమ గ్రామప్రజలు అభిమానులు స్వీట్లు పంచుకోని ఆనందంలో మునిగిపోయారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది సమాజ సేవలు చేయాలని గ్రామస్తులు కోరారు


# పల్లెటూర్లో మెరిసిన ఆణిముత్యం....ఒక డాక్టర్

## డాక్టర్ విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు

మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 29.




జోగుళాంబ గద్వాల జిల్లా మానవ-పాడు మండల పరిధి. లోని,చెన్ని పా డు గ్రామానికి చెందిన వరికుంట్ల వివేకా నందం,పద్మావతి దంపతుల కుమారుడు వరి కుంట్ల విజయ్ కుమార్ మహబూబ్నగర్ జిల్లా ఎస్వీఎస్ మెడికల్ కాలేజీలో 2018-2024 వరకుఎంబిబిఎస్ కోర్స్ పూర్తి చేసుకున్నాడు. నాలుగేళ్ల ఎంబిబిఎస్ కోర్స్ ను పూర్తిచేసుకుని పీజీ లో కూడా హౌట్ సర్జన్ కూడా పూర్తి చేకున్నాడు. పేద కుటుంబంలో పుట్టిన విజయ కుమార్ తల్లిదండ్రుల ఆశయాల కు కష్టపడి చదివి ఎన్నో ఒత్తిళ్లకు గురై తన లక్ష్యమే విజయంగా ముందు కు సాగి అనుకున్న కోరికను నెరవేర్చుకుని ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని డాక్టర్ పట్టా పొందారు. నేను ఎంబిబి ఎస్ చదవడానికి కృషి చేసిన నా తల్లిదండ్రులకు నా చెల్లెలు సహకారం మరువలేనిదని శుక్రవారం విజయ్ తెలిపారు.మా కుమారుడు డాక్టర్ పట్టా పొందడం చాలా ఆనందంగా వుందని.. నేటి సమాజంలో యువత విజయకుమార్ బాటలో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని, ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారి మాటల్లో తెలిపా రు.ఈ సందర్భంగా..విజయ్ కుమార్ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చెన్నిపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యను అభ్యసించారు. మరియు ఇంటర్మీ డియట్ మదనాపురం గురుకుల లో చదవడం జరిగిం ది. ఎంబిబిఎస్ ఎస్వీఎస్ మహబూబ్నగర్ లో మెడికల్ కాలేజీలో పూర్తి చేసుకున్నారు. సందర్భంగా ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా పొందడంతో కుటుంబ సభ్యు లు, గ్రామ స్తులు, నాయకులు, శ్రేయోభిలాషు లు, అందరూ శు భాకాంక్షలు తెలపడం జరిగింది. తమ కుమారుడు ఎం బిబిఎస్ పట్టా పొందడంతో మా కళ నెరవేరిందని తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు ఆనం దం వ్యక్తం చేశారు.



# ఉర్సు ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ప్రజాజ్యోతి ఆత్మకూర్ మార్చి 30

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆత్మకూరు మండలంలోని గోపాల్పేట గ్రా మంలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థ



నలు చేశారు శ్రీహరి. అనంతరం ఆయన ఆత్మకూరులోని పలు వివాహ శుభాకాంక్షలు హాజరై వధూవరులను దీవించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గాలి పంపు శ్రీను కుమారుడి పెళ్లికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ మైనా ర్టీ పట్టణ యూత్ అధ్యక్షులు రఫీ గృహప్రవేశానికి హాజరయ్యారు. వెంచర్ల జరిగిన శుభకార్యానికి ఆయన హాజరయ్యారు ఆత్మకూరు పట్టణంలోని ఏర్టెల్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేష నాగరాజు గౌడ్ మండల అధ్యక్షులు పరమేష్ మొగిలి గంగా ధర్ గౌడ్ నల్లగొండ శ్రీనివాసులు గాలి పంపు శ్రీను ప్రభాకర్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దూర్ లో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 47.22 లీటర్ల లిక్కర్ పట్టివేత

వాటి విలువ రూ.25,422/-

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి29:

నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈడిగి గోపాల్,నాగిరెడ్డిపల్లికి చెందిన వ్యక్తి ఆటోలో అక్రమంగా మద్యం తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు 47.22 లీటర్ల లిక్కర్ పట్టుకొని వాటి విలువ 25,422/- రూ ఉంటుందని అట్టి మద్యం పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా మద్దూర్ ఎస్ఐ రామ్ లాల్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున అక్రమంగా మద్యం తరలిస్తున్న గోపాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని తెలిపారు.




# అడుగంటుతున్న భూగర్భ జలాలు

- ఎండిపోతున్న పంటలు
- ఆందోళనలో అన్నదాతలు
- పశువులకు మేతగా మారుతున్న పంటలు



మొగుళ్లపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి): భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో చేతికి వచ్చిన పంటలన్నీ ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ కాలువల ద్వారా భూములకు నీరు రావడం లేదు. దీంతో పచ్చని పంటలు ఎండిపోతున్నాయి. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి ఎస్సారెస్పీ అధికారులను ఒప్పించి.. కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయించి..వేసిన పంటలను కాపాడాలని అన్నదాతలు కోరుతున్నారు. మొగుళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం లేదు. ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, బోర్లలో నీరు అందకపోవడం తో..పంటలకు సాగునీరు అందడం లేదు. ఇప్పుడు వరి పంట పొట్ట దశలో ఉంది. మరో 15 రోజులు గడిస్తే తప్ప పంట దక్కే అవకాశం లేదు. అలాగే సాగునీరు లేక వేసిన మొక్కజొన్న, పుచ్చ పంటలు సైతం ఎండిపోతున్నాయి. మండలం చుట్టూరా వాగులు ఉన్నప్పటికీ..వాగులలో చుక్కనీరు లేదు. కాబట్టి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను బతికించాలని, లేకుంటే వేసిన పంటల కోసం తెచ్చిన అప్పుల భారం అధికమై..అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతు సంఘం నాయకులు అంటున్నారు. ఇప్పటికే వేసిన పంటలు ఎండిపోగా..ఆ పంటలను పశువులకు మేతగా వినియోగిస్తూ.. లబోదిబోమంటూ మొత్తుకుంటున్నారు అన్నదాతలు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పంది ంచి..ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, మార్చి 29 ( ప్రజా జ్యోతి ): వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. శుక్ర వారం పట్టణంలోని మంచినీటి బావిని సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. నీటి సరఫరా తీరు చందులను చైర్మన్ రామచంద్రయ్య, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో సురక్షిత తాగు నీటి సరఫరా చేయాలన్నారు. ఇంట్రా టౌను లీకేజీలు అరికట్టాలని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీఎఫ్ నిధులు నుంచి ఖర్చు చేయాలని చెప్పారు. తాగు నీటి సమస్యపై ఎవరు ఫోన్ చేసినా పరిష్కరించాలని తెలిపారు. తాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎక్కడ మంచినీటి సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు శ్రీనివాసరావు, కొలుపుల శంకర్, నాయకులు జలకం శ్రీనివాస్, దొంగరి శంకర్, కర్నే నాగరాజు, జై సింగ్, జంపా, ముదసాని సురేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన నాగులమ్మతల్లి సుంకు పండగ

* నాలుగు రోజుల పాటు జరిగిన సుంకు పండగ వేడుకలు
* భారీ గా హాజరై వేడుక ను తిలకించిన భక్త జనం
* ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా పూజారుల పూజలు
* అమ్మవారి ఊరేగింపు తో ముగిసిన పండగ




మంగపేట,మార్చి29(ప్రజా జ్యోతి): మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ నాలుగు రోజుల పాటు ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనం గా జరిగాయి.శుక్రవారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని లక్ష్మీనర్సాపూర్,రాజుపేట,వాగొడ్డుగూడెం గ్రామాలలో పల్లకీ లో తిప్పుతూ భక్తి శ్రద్ధలతో ఘనం గా నిర్వహించారు. అంతకుముందు రోజు రాత్రి గోదావరి పుణ్యస్నానాలు అనంతరం రాత్రి 11.45 నిమిషాలకు అమ్మవారిఏల్పుల జెండాలను ఆలయ ప్రాంగణం లో ఎదురుగా పూజలు చేసిన తర్వాతవడ్లు పోసి ఏల్పుల జెండాలను ప్రతిష్టించారు. అనంతరం రాత్రి 2.15 నిమిషాలకు అమ్మవారికి సంబంధించిన డాలు గుడ్డ యొక్క చరిత్ర ను కోయ పండితుడు నాగుల శ్రీరాములు 2 గంటల పాటు వివరించారు.సుంకు పండగ లో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ, కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు, కోర్స ముసలయ్య,కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ పాల్గొన్నారు మరియు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య,ఆదివాసీ నాయకులు మైపతి అరుణ్ కుమార్ ,వివిధ పార్టీ లకు చెందిన నాయకులు,కుల సంఘాల నాయకులు హాజరై అమ్మవారిని దర్శించకొని పూజలు నిర్వహించారు.

## ఆరూరి రమేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి



భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 29. శుక్రవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం లో భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి గారి అధ్వర్యంలో ఏ ఎస్ ఆర్ పంక్షన్ హాల్లో జరిగిన వరంగల్ పార్లమెంట్ విజయానికి తయారీ సమావేశాల్లో భూపాలపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో మరియు రాష్ట్ర పదధికారులతో మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తో కలిసి తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ లో భూపాలపల్లి నియోజకవర్గం లో మన MP అభ్యర్థి అరూరి రమేష్ నిఅత్యధిక మేజారిటితో గెలిపించి, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి బహూమతి గా ఇవాళని వారు అన్నారు. అంతే కాకుండా అరూరి రమేష్ గెలిస్తే భూపాలపల్లి నియోజకవర్గం కూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది అని కీర్తి రెడ్డి అన్నారు .అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తప్పకుండా ప్రతి బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించాలి కమలం పూవ్వు గుర్తుకు మన ఓటు వేసి మనఆరూరి రమేష్ ని అత్యధిక మేజారిటితో గెలిపించాలని కీర్తి రెడ్డి గారు అన్నారు.ఎం.పి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ లో నన్ను గెలిపిస్తే భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేసే విధంగా కృషి చేస్తానని అన్నారు అంతే కాకుండా భూపాలపల్లి నియోజకవర్గ లో చిట్ట చివరి వరకు సంక్షేమ పథకాలను అమలు చేపిస్తానాని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లా నాయకులు భూపాలపల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోదాపురం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



వెంకటాపురం మార్చి 29 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బోదాపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ లూక మాట్లాడుతూ..ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల గురించి విశ్వాసులకు వివరించి వాటి ప్రాధాన్యతను తెలియజేశారు.యేసుక్రీస్తు లోకానికి ఎందుకు వచ్చాడు ఏసుక్రీస్తు రావడం వలన మానవాళికి కలుగిన ప్రయోజనం గురించి వివరించడం జరిగింది. అనంతరం సిలువలో పలికిన ఏడు మాటలు విశ్వాసులకు బోధించడం జరిగింది.శత్రువుల కొరకు ప్రార్థించే క్రీస్తు ప్రేమలోని గొప్పతనం గూర్చి మనం నేర్చుకోవలసింది ఎంత ఉందని అన్నారు. ప్రేమ శత్రువులనైనా మిత్రులుగా మార్చేయగలదు దోషులు ఉండవలసిన స్థానంలో వారికి బదులుగా ఏ తప్పు చేయని వ్యక్తి యేసు క్రీస్తు ఆ స్థానంలో శిక్ష పొందడం. ఇదే ఆ సిలువ గొప్పతనం అని యేసుక్రీస్తు షరతులు లేని ప్రేమను నేర్పించాడని తెలిపారు. ఏడుమారులు మట్టుకే కాదు డెబ్బది ఏళ్ల మారులమట్టుకైనా క్షమించాలి ఎటువంటి పాపాత్ములనైనా, చివరికి ఆయనను సిలువేసిన వారినైనా క్షమించగల ప్రేమా స్వరూపి అసమానమైన ప్రేమ ఆ కలువరి ప్రేమ అట్టి క్షమాపణ జీవితమే మనకు క్షమాపణ విడుదల.మనంకూడా ఈ క్షమాపణ ప్రార్ధనేర్చు కోవాలి అని పాస్టర్ లూకా అన్నారు. ఈ లోకంలో రెండు శుభవార్త కలిగిన వ్యక్తులు ఉన్నారని ఈ రెండు స్వభావాలు కలిగిన ఇద్దరు యేసు సిలువకు ఇరువైపులా ఉన్నారు వారు కూడా యేసుతో సిలువ వేయబడ్డారు. శ్రమ కలిగినప్పుడు ఒకడు దూషించాడు కాని మరొకడు తన జీవితంలో తాను పొందబోయే శ్రమ తనకు తగదని చేసిన పాపాలకు తగిన శిక్ష పొందుతున్నానని ఒప్పుకున్నాడు అంతేకాదు యేసు క్రీస్తు ప్రభువని నమ్మి నీ రాజ్యంలో జ్ఞాపకము చేసుకోమని వేడుకున్నాడు. ఏసుప్రభు వారిని క్షమించారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగాల.ఇసాక్, మహేష్,విక్టోరియా, కుమారి, నిరోష, ఎలిజిబెత్ విశ్వాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హుస్సేన్ నాయక్ ను సన్మానించిన బీజేపీ శ్రేణులు

తొర్రూరు, మార్చి 29 ( ప్రజా జ్యోతి ) : భారత ప్రభుత్వం చే జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియామకం అయిన మానుకోట ముద్దు బిడ్డ జాటోత్ హుస్సేన్ నాయక్ ను శుక్రవారం బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో తొర్రూరు మండల బీజేపీ శ్రేణులు ఘన సన్మానించారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియామకం అయిన తర్వాత మొదటి సారి మానుకోట జిల్లా కు విచ్చేస్తున్న సందర్భంగా ఈరోజు మానుకోట నందనా గార్డెన్స్ లో పౌర సన్మానం ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న సందర్భంగా తొర్రూరు పట్టణంలోని స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద హుస్సేన్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమం లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రంగు రాములు, బీజేపీ పెదవంగర మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ మండల ఉపాధ్యక్షులు గడల శేఖర్,గట్ల భరత్,విజయ్ కుమార్, కార్యదర్శులు జలగం రవి,గంధం రాజు,యువ మోర్చా అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్లు శివ,భాస్కరా చారి, బూత్ కమిటీ అధ్యక్షులు శ్రీనాథ్, శ్రీనివాస్ చారి, నడిగడ్డ సందీప్,ధరావత్ సురేష్,నాగేష్ నాయక్, రూల్ మండల ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ చారి, ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రాంబాబు, మరియు గండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



దేవరుప్పుల మార్చి 29, (ప్రజాజ్యోతి): మండలం నల్లకుంట తండా గ్రామానికి చెందిన సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బానోతు నరేష్ వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు శ్రీను, బిసిసెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మాజీ యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీనియర్ నాయకుడు తోటకూరి పాండు కృష్ణ, రెడ్డి రాజుల రమేష్, గుగులోతు రాజేందర్, నీలారపు చిన్న వెంకన్న, పులిగిల్ల వెంకన్న, రెడ్డి రాజుల యాకన్న, దొపాటి రవి, సంఘీ కుమార్, బానోత్ భాస్కర్, బానోత్ మహేందర్, గనుపాక ప్రదీప్, బికోజి, రాజు, పులిగిల్ల శోభన్, ఇనుముల శ్రీనివాస్, గనుపాక నాగరాజు, మాచర్ల సురేష్, బానోతు వెంకన్న, అఖిల్ దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పోషిని రవీందర్



టేకుమట్ల మార్చి 29 ప్రజాజ్యోతి న్యూస్: హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం జరుగగా జయశంకర్ జిల్లా టేకు మట్ల మండలంలోని గరిమ్మిళ్ళ పెల్లి గ్రామానికి చెందిన పోషిని రవీం దర్ సీనియర్ అడ్వకేట్ 1999 నుండి సివిల్ అండ్ క్రిమినల్ కేసెస్ లను వాదించేవారు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగగా వైస్ ప్రెసి డెంట్ గా గెలుపొందిన సందర్భంగా తోటి అడ్వకేట్స్ అలాగే గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## బెల్లం పానకం ధ్వంసం ఒకరిపై కేసు నమోదు

చిట్యాల( ప్రజా జ్యోతి)మార్చి 29, మండలంలోని పాసిగడ్డ తండా గ్రామ శివారులో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ యాకయ్య కానిస్టేబుల్ నవీన్, అస్లాం, జానీలు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన వనక్క ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తుందన్న సమాచారంతో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా 250 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల గుడుంబా ను గుర్తించారు. అనంతరం బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి వనక్క పై కేసు నమోదు చేసినట్లుఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు.

## శ్రీ దివ్య హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జి.ఎస్.అర్

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మార్చి 29. శుక్రవారం రోజు నుండి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీ దివ్య హాస్పిటల్ భూపాలపల్లి పట్టణంలోని కాళేశ్వరం రోడ్డులో గణేష్ చౌక్ ప్రాంతంలో అందు బాటులోకి వచ్చింది. ఈ హాస్పిటల్ నిర్వాహకులు భూపాలపల్లి పట్టణానికి చెందిన యం.ఎస్ సర్జన్ అయిన డాక్టర్ దివ్య- రవితేజ దంపతుల ఆహ్వానం మేరకు హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుహాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లో రోగుల కొరకు ఏర్పాటు చేసిన పలు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ గారు మాట్లాడుతూ,భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించి, అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.



## బెల్ట్‌కు కోడ్ వర్తించదా?

- మూడు ఫుల్ బాటిళ్లు..ఆరు బీరు సీసాలుగా కొనసాగుతున్న దందా
- ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన అధికారుల జాడెక్కడ..!

మొగుళ్లపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు, సిబ్బంది అంతగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల దందా మూడు ఫుల్ బాటిళ్లు..ఆరు బీరు సీసాలుగా కొనసాగుతోంది. ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలు అత్యంత కీలకం. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రాజకీయ నాయకులకు ఇదే ఒక వజ్రాయుధం. ఇలాంటి వాటిపై ఎక్సైజ్ శాఖ నిఘా ఉండాలి. ఎన్నికల నిబంధనలో భాగంగా లైసెన్స్ పొందిన వైన్ షాప్ లు మినహా..ఏలాంటి బెల్ట్ షాపులు నిర్వహించడానికి వీలు లేదు. కానీ విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మద్యం అమ్ముతున్న వాటిని అదుపు చేసే దిశగా ఎక్సైజ్ అధికారులు కనిపించడం లేదని ప్రజలు భావిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బెల్ట్ షాప్ ల నిర్వహణ యధాతధంగా కొనసాగుతోంది. ఎన్నికలకు ముందులాగే ఇప్పుడు కూడా బెల్ట్ షాపులు నడపడం పలు అనుమానాలకు తావిస్తోంది. బెల్టు షాపులను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులకు..బెల్ట్ షాపులు కనిపించడం లేదా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా తడుక కుమార్ గౌడ్



చిట్యాల( ప్రజా జ్యోతి )మార్చి 29, మండలంలో ని చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక కుమార్ ని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గా ఐత ప్రకాశ్ రెడ్డి చేత లేఖ అందజేసి అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తడుక కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి,మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎండిపోయిన పంటలను సందర్శించిన రైతు రక్షణ సమితి నాయకులు



ఎల్కతుర్తి, మార్చి 29( ప్రజా జ్యోతి): భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నయి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు.శుక్రవారం రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు భాస్కర్ తో కలిసి ఎల్కతుర్తి మండలం గోపాలపుర్, చింతలపల్లి గ్రామాలలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను వరికెల కిషన్ రావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెనాల్ నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లు బావులు తవ్విస్తున్న నీరు రావడం లేదు అందువల్ల రైతులకు పంట నష్టం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకే రాజు, హింగే రవీందర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల ప్రత్యేకం

## నూతన జాతీయ విద్యా విధానం- 2020

నాంపల్లి,మార్చి,29(ప్రజా జ్యోతి):
జాతీయ విద్యా విధానం అనేది భారతదేశంలో విద్యను ప్రోత్సహించడానికి నియంత్రించడానికి భారత ప్రభుత్వం రూపొందించిన విధానం .ఈ పాలసీలు దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు వర్తిస్తాయి. మొదటి (నేషనల్ పాలసీ అండ్ ఎడ్యుకేషన్) భారత ప్రభుత్వం 1968లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, రెండవ 1986లో ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ, మూడవది 2020లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా జాతీయ విద్యా విధానాలు ప్రకటించబడ్డాయి. 1986 జాతీయ నూతన విధానాన్ని, 2020 జాతీయ నూతన విద్యా విధానంగా మార్చింది. భారతదేశ స్వాతంత్ర అనంతరం 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు పరచాలని దృఢ సంకల్పంతో రాజ్యాంగ నిర్మాతలు మన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాజ్యాంగంలోని 4వ భాగంలో 42వ నిబంధనలో పొందుపరిచారు. కుల,మత, వర్గ, జాతి బేధాలు లేకుండా మన దేశంలో ఉన్నటువంటి 6- 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలని సూచించారు.అందులో భాగంగానే ఉచిత నిర్బంధ విద్యను పొందుపరిచారు.కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలో విద్య ఉంది. ప్రస్తుతం విద్య ఉమ్మడి జాబితాలో కలదు. 1964 దౌలత్ సింగ్ కొఠారి కమిషన్ అధ్యక్షతన మనదేశంలో తొలి జాతీయ విద్యా కమిషన్ నియమించారు. తొలి జాతీయ విద్యా కమిషన్ గా దౌలత్ సింగ్ కొఠారి కమిషన్ గా పేర్కొంటారు. 1964లో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) చైర్మన్ పంజాబ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పని చేశారు.1966 లో జాతీయ విద్య అభివృద్ధి అనే పేరుతో తను నివేదికను సమర్పించింది. ఆ నివేదికను ఆధారంగా చేసుకుని మనదేశంలో 1968లో మొట్టమొదటి జాతీయ విద్యా విధానంగా ప్రకటించారు. భారతదేశంలో స్వతంత్ర అనంతరం జాతీయ విద్యా విధానం 1968లో రూపొందించారు. తొలి జాతీయ విద్యా కమిషన్ , దౌలత్ సింగ్ కొఠారి కమిషన్ గా పేర్కొంటారు.భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చినప్పుడు విద్య రాష్ట్ర జాబితాలో ఉంది.1968లో ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో దేశంలో పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసింది.1976లో 42 రాజ్యాంగ సవరణ చేసి, సవరణ ద్వారా ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం హయాంలో రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యని ఉమ్మడి జాబితాలోకి తీసుకొచ్చింది. అనంతరం 1986లో నూతన జాతీయ విద్య విధానం అమలులోకి వచ్చింది. 1986లో రాజీవ్ గాంధీ ప్రభుత్వ హయాంలో 21వ శతాబ్దంలో వచ్చే సవాళ్లను ఎదుర్కొనే విధంగా మన దేశ విద్యా విధానం ఉండాలని 1986లో నూతన జాతీయ విద్యా విధానం ప్రవేశపెట్టారు. ఆ సమయంలో స్వర్గీయ పీ.వీ నరసింహారావు కేంద్ర విద్యాశాఖ మాత్యులుగా పనిచేస్తున్నారు. ఇరువురి కృషి వల్లనే 1986లో విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. జాతీయ విద్యా విధానం 1986 నుంచి 2020 వరకు దాదాపు 34 సంవత్సరాలు దేశంలో సుదీర్ఘ ఘట్టంగా చరిత్రకెక్కింది. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం, 2017లో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న జవదేకర్ ప్రకాష్ నేతృత్వంలో టి ఎస్ ఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన



2017లో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. 2017లో తన నివేదికను ప్రభుత్వానికి నివేదించింది. ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ హయాంలో 1986 జాతీయ విద్యా విధానం పునః సమీక్షించి ఒక నూతన జాతీయ విద్యా విధానాన్ని అందించాలని నిర్ణయించింది. దానిలో భాగంగానే జాతీయ విద్యా విధానం -2020 అమలుపరిచింది....
మిగతాది రేపటి సంచికలో...

రవీందర్ గాదేపాక ,నాంపల్లి..9652700324

# రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరువు

### రైతులను వివరాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి మార్చి 29 (ప్రజా జ్యోతి)
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి ఎకరాకు ఎస్సారెస్పీ కింద నీళ్లు ఇస్తాం పంటలు వేసుకోండని చెప్పి మరి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ వ్యవసాయంపై ,ప్రాజెక్టులపై, నీళ్లపై ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదనీ ఎద్దేవా చేశారు. ఎస్సారెస్పీ కింద కాళేశ్వరం నీళ్లతో గత నాలుగేళ్లుగా వరుసగా రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్



సర్కార్ కే దక్కుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి మొండి కుంట తండా గ్రామాలలో స్థానిక మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తో కలిసి ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీదన్నారు.అప్పుడు నీళ్లు అందిస్తుంటే ఇవి కాళేశ్వరం నీళ్లు కావు అని రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నాయకులు మరి ఇప్పుడు ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదనీ ప్రశ్నించారు. గత పది సంవత్సరాల్లో నిండుకుండలా ఉన్న కాళేశ్వరం నీళ్లు ఇప్పుడెందుకు లేవని అడిగారు. గత ఏడాది యాసంగి సమయంలో ప్రతి బోరు, ప్రతి చెరువు నిండు గానే ఉన్నాయని రైతులకు పుష్కలమైన నీరు అందించామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నీళ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.ఎస్సారెస్పీ నీళ్లను నమ్మి పంటలు వేసుకున్న రైతన్నలు అప్పుల్లో కోరుకుపోయినా కూడా ఈ ప్రభుత్వానికి సోయి లేదన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు.
రైతుల తరపున పేగులు తేగేదాక దాక కొట్లాడి ప్రభుత్వం మెడలు వంచి నష్టపరిహారం అందించేంతవరకు మా పోరాటం ఆగదనీ పేర్కొన్నారు.ఈ సమయంలో కూడా కాళేశ్వరం లో నీళ్లు ఎత్తి పోసి నీళ్లు అందించే అవకాశం వున్నా కావాలని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.కేసీఆర్ పై కోపంతో రైతులను ఇబ్బందులు పెడుతు రైతుల వద్దకు వెళ్లడానికి జిల్లా మంత్రులు మొఖం చాటేశారనీ అన్నారు.ఎండిన పొలాల వద్దకు పెళ్లి పరిశీలించకుండా రేవంత్ బూట్లు తుడుస్తున్నారనీ మండిపడ్డారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మార్పు వస్తుందని గొప్పలు చెప్పారని, మార్పు అంటే పచ్చగా ఉండే పంట పొలాలను ఎండబెట్టడమేనా అని విమర్శించారు.కోమటిరెడ్డి లాంటి చిల్లర నాయకుడుకి కేసీఆర్ ని విమర్శించే స్థాయి లేదన్నారు. కాంగ్రెస్ పాలకులు చేసిన పాపం వల్లనే రైతుల పొలాలు ఎండిపోయాయన్నారు.
మేము గత పది రోజులుగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నాం ఎక్కడికి వెళ్లినా బోరున విలపిస్తున్న రైతులను చూసి గుండెలు బరువెక్కుతున్నాయన్నారు.చెరువులన్ని ఎండిపోయి కనీసం పశుపక్షాదులకు కూడా తాగునీరు దొరకని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి ఒక ప్రణాళిక అంటూ ఏమీ లేదు. చాలా గ్రామాల్లో మంచినీటి సమస్య కూడా ఉత్పన్నమైందనీ, అయినా ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. రైతుల కోసం ఎంతవరకైనా కొట్లాడుతాం అని రైతులకు ధైర్యం టిఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మెడలు గురించి రైతులకు



నష్టపరిహారం అందించేలా పోరాటం చేస్తామన్నారు. నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తామని న్యాయం జరిగే వరకూ పోరాడుతామని వారు స్పష్టం చేశారు. వారి వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వైసీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,వెలుగుపల్లి ఎంపిటిసీ మట్టిపల్లి సృజనా కుమార్, గ్రామ అధ్యక్షులు మల్లెపాక రాములు, మోదాల పరమేష్, సింహాద్రి, తడకమల్ల రవికుమార్,తో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్"
## షూర్..తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నిడమానూరు,మార్చి 29(ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. మార్చిలోనే ఎండలు ముదురుతున్న కొద్దీ, రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. గతేడాది వర్షాకాలంలో సెప్టెంబర్ తర్వాత తగినంతగా వర్షాలు లేకపోవడంతో జలాశయాలు నిండలేదు. దీంతో గ్రౌండ్ వాటర్ లేక బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వేసవిలో



తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి వనరులపై దృష్టి సారించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. బావులు, చేతిపంపులు తదితర ప్రత్యామ్నాయ వనరుల అన్వేషణలో అధికారులు నిమగ్నమయ్యారు. గ్రామ కార్యదర్శులతో గ్రామాల్లో సర్వే చేయిస్తున్నారు. తాగునీరు అందించే బోర్లు, బావులను గుర్తించి, మరమ్మతులు, ఇతర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దాదాపు పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని చేతిపంపులను మళ్లీ వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రూరల్ వాటర్ సప్లయ్ డిపార్ట్ మెంట్, మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గ్రామాలు, తండాలు, మున్సిపాలిటీల్లో రోజువారి నీటి సరఫరా, నీటి నిర్వహణకు రికార్డులను పరిశీలిస్తున్నారు.

-పడిపోతున్న నీటి మట్టాలు

భూగర్భ జలాల లెక్కలు చూసుకుంటే గతేడాది ఫిబ్రవరిలో 7.3 మీటర్ల నీటి మట్టం ఉంటే.. ఈ ఫిబ్రవరికి 8.7 మీటర్లకు చేరింది. 2022లో వర్షాలు బాగా పడినందుకు 2023 మేలో 8.3 మీటర్లకు నీటి మట్టం చేరింది. కానీ గతేడాది వర్షాలు సాధారణం కంటే కొద్ది ఎక్కువగా పడడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో సరాసరి నీటి మట్టం 8.7 మీటర్లకు చేరింది. అంటే వచ్చే మే నెలలో నీటి మట్టం మరింత తగ్గిపోయే ప్రమాదముంది. భూగర్భ జలాలు తగ్గాయని గ్రౌండ్ వాటర్ డిపార్ట్ మెంట్ హెచ్చరించింది. ప్రస్తుతం 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదు కావడం, ఎండల తీవ్రత అధికంగా వుండటంతో నీటిమట్టం మరింత తగ్గే ప్రమాదముండడంతో అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

-నిధులు విడుదల

రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే "సమ్మర్ యాక్షన్ ప్లాన్" ను రూపొందించి జిల్లాలకు తగు నిధులను కూడా విడుదల చేసినట్లు సీఎస్ శాంతికుమారి తెలిపారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున తాగునీటికి ప్రస్తుతం ఇబ్బందులు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె ఇటీవలే జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్లకు సూచించారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

### చిలుకూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

చిలుకూరు: మార్చి 29 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రం చిలుకూరు గ్రామంలో శుక్రవారం టీడీపీ నాయకులు ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు



మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతంకు కృషి చేయాలని అన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ,మండల నాయకులు దొడ్డా గురవయ్య, కొండా సోమయ్య, కొల్లు నర్సయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు వీరబాబు, అమరారపు శ్రీమన్నారాయణ, పట్టా నాగరాజు, మరీధు శ్రీను, భాస్కర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలదే తెలుగుదేశం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం మార్చి 29, (ప్రజా జ్యోతి) :
తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందినదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు బడుగు బలహీన వర్గాలకు అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. వారి పరిస్థితిని చూసే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం




పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. కేవలం 9 నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ వంటి వసతులు కల్పించాలని సదాశయంతో ఎన్టీ రామారావు ముందుకు నడిచారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించి ఆకలి తీర్చారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటికీ తేవాలనే ఉద్దేశంతో మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టారని వివరించారు. పటేల్ ,పట్వారి వ్యవస్థలను రద్దుచేసి ప్రజలకు మేలు చేశాడన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని నమ్మి పేదల కోసం అహర్నిశలు కృషి చేశాడు అన్నారు. తాత్కాలికంగా తెలంగాణలో పార్టీకి కొన్ని ఇబ్బందులు వచ్చిన మళ్లీ పూర్వవైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అవ్వారి సుబ్బారావు, ఉపాధ్యక్షులు ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీపతి రామ్ రెడ్డి, నాయకులు నర్రి నరసింహా, పగిళ్ల రవీందర్, గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ళ సత్తయ్య ,మోగుదాల రాములు, బొడ్డుపల్లి అంజయ్య, అప్పిడి మల్లారెడ్డి, నల్లబోతు నరసింహా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

మిర్యాలగూడ, మార్చి 29, ( ప్రజా జ్యోతి ):
మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని బి ఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ



మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి తన సోదరుడు, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటల మాయలో పడి వారికి పట్టం కట్టారని, కానీ వంద రోజులు తిరక్కుండానే తాము తప్పు చేశానని తెలంగాణ ప్రజలు మదన పడుతున్నారని అన్నారు. తెలంగాణకు కెసిఆర్ అవసరం ఎంతుందో ఇప్పటికే ప్రజలకు అర్థమైంది అన్నారు. ముఖ్యంగా 90శాతం రైతాంగం వున్న నల్లగొండ జిల్లా ప్రజలకు పూర్తిగా తెలియ వచ్చింది అన్నారు. జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్న రైతుల గోడు పట్టించుకోవడంలేదని అన్నారు. పంట నష్టం అంచనా వేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతుబంధు, రుణమాఫీ, గిట్టుబాటు ధర పై 500 రూపాయల బోనస్ చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, జడ్పిటిసిలు ఆంగోత్ హాతిరాం నాయక్, కుర్ర సేవ్య, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కత్తి సాము పోటీల్లో గుడిబండ బాలిక ప్రతిభ

### కాంస్య పథకం సాధించిన చరిత శ్రీ

కోదాడ టౌన్ మార్చి 29 ( ప్రజా జ్యోతి)
కోదాడ మండలం గుడిబండ కు చెందిన చరిత శ్రీ అరుదైన క్రీడ కత్తి సాము లో రాణించి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెస్తుంది. ఈనెల 25 నుండి 28 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరంలో జరిగిన నేషనల్ ఫెన్సింగ్ (కత్తి సాము) ఛాంపియన్షిప్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనిబరిచి కాంస్య పథకం కైవసం చేసుకుంది. చరిత శ్రీ తండ్రి హైదరాబాదులో హోంగార్డుగా పని చేస్తూ చరిత శ్రీ కి అభిరుచి ఉన్న ఈ క్రీడలో శిక్షణ ఇప్పిస్తూ ప్రోత్సహించడం అభినందనీయం . ఈ సందర్భంగా చరిత శ్రీ మాట్లాడుతూ విదేశాల్లో అత్యధిక ఆదరణ ఉన్న ఈ క్రీడను మన దేశంలో కూడా ఆదరణ పెరిగే విధంగా క్రీడలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతులు తెస్తానని పేర్కొంది ఈ సందర్భంగా విజేతను పలు అభినందించారు.




# నీటిని పొదుపుగా వాడుకోవాలి

మునగాల మార్చి 29 (ప్రజాజ్యోతి):-
ఇప్పటికే అడుగంటిన భూగర్భ జలాలు ,100 ఫీట్లు దాటి 1000 ఫీట్లు దాటి వేస్తున్న బోర్లు ,ఇంకా నాలుగు నెలల వరకు వర్షాలు పడే అవకాశం లేనందున ఈ వేసవిలో ఎండలు బాగా ఉంటాయని హెచ్చరిస్తున్న వాతావరణ శాఖన్ అధికారులు కావున మండల ప్రజలందరూ ముందుచూపుతో ఆలోచించి నీటిని పొదుపుగా వాడుకోగలరు. వాడుకోకపోతే ట్యాంకర్లు డ్రమ్ములతో నీటిని కొనుక్కోవాల్సిన అవసరం రావచ్చు దయచేసి ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవడమే మన ప్రధాన లక్ష్యం అని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతకాయల నాగరాజు అన్నారు.



## కోదాడ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి

కోదాడ టౌన్ మార్చ్ 29 ( ప్రజా జ్యోతి)
కోదాడ కు చెందిన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్ ఇటీవల రాష్ట్ర నాయకుల సమక్షం లో బీజేపీ లో చేరారు.కాగా శుక్రవారం కోదాడ లో ఆయన నివాసంలో స్థానిక బీజేపీ నాయకుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ అందరు ఐక్యంగా కోదాడ నియోజక వర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ని గెలిపించేందుకు ముమ్మరంగా ప్రచారం చేద్దాం అన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితుడై తాను బీజేపీ లో చేరనని అందరి సహకారం తో నియోజక వర్గం లో పార్టీ బలోపేతం చేస్తానన్నారు.దేశాన్ని పాలించే బలం బీజేపీ కి మాత్రమే ఉందని మళ్ళీ దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వం లో బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా అంజియాదవ్ ను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య యాదా రమేష్, మతీన్,చిలుమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి, నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య-అయ్యప్ప శ్రీనివాస్

- ఆర్మూర్ మున్సిపల్ నూతన భవనం, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరిక ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి
- త్వరలోనే నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మార్చి29:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాద్ లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డైనమిక్ కాంగ్రెస్ లీడర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి పనులకు, నూతన మున్సిపల్ భవన నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన వారిలో బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లు, ప్రముఖ సీనియర్ నాయకులు పండిత్ పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్ను, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు ఇట్టేది ఇట్టడి నర్సారెడ్డి,శాల ప్రసాద్,రవి గౌడ్,ఆకుల రాము,ఎస్.ఆర్ రమేష్,హథిక్, ఫయాజ్, ఇంత్యాజ్,కొంతం మంజుల మురళీధర్,వనం శేఖర్,శివ,డార్లింగ్ రమేష్,తాటి హన్మాండ్లు, రంగన్న,బాదం రాజ్ కుమార్,రింగుల భూషణ్, ఆర్మూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు అజ్జు భాయ్, ఫాయిమ్ భాయ్,మారుతి రెడ్డి,రాజు భాయ్, రవీందర్ రెడ్డి,జిమ్మీ రవి,భుపేందర్,హాబీబ్, మెహమూద్ అలీ, ఎస్.కే బబ్లు,శ్రీకాంత్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో ఆర్మూర్ పట్టణ పాలకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాల్కొండ, ముప్కాల్, మెండోరా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**బాల్కొండ, ప్రజా జ్యోతి** బాల్కొండ మండల కేంద్రంలోని %ఎ% కన్వెన్షన్ %సూ/జ% ఫంక్షన్ హాల్లో బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల కార్యకర్తల సమావేశం శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు బాల్కొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో శుక్రవారం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు.రేపు జరిగే నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశానికి భారాస పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ముఖ్యఅతిథిలుగా హాజరుఅవుతున్నారని, ఉమ్మడి బాల్కొండ మండల నాయకులు,కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.సాయంత్రం ఇఫ్తార్ విందులో పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,మాజీ కో ఆప్షన్ సభ్యులు %హీూ% షాహిద్,మాజీ వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బుసం కృష్ణ, మండల నాయకులు నల్ల కృష్ణకాంత్ రెడ్డి, నవీన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ ఏర్పాటు



**నాగిరెడ్డిపేట్ మార్చి 29 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకుల సమక్షంలో నాగిరెడ్డిపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆకిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుధాకర్,లక్ష్మణ్ ఠాగూర్,ప్రధాన కార్యదర్శి గా దివిటీ కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా వెంకట్ రాం రెడ్డి మురలిగౌడ్, కోశాదికారిగా లక్ష్మా గౌడ్,డిసిప్లినరీ కమిటీ గా రామచంద్ర రెడ్డి బోయిని విఠల్ కో -ఆర్డినేటర్ గా విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి,ప్రభు గౌడ్, బిసి సెల్ అధ్యక్షుడిగా కుమార్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జీవరత్నం, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా వర్జ నాయక్ ,మైనార్టీ ప్రెసిడెంట్ గా ఇమామ్, యూత్ ప్రెసిడెంట్ గా సాయిరాం గౌడ్ ,అడ్వైజరీ కమిటీ మెంబర్ గా ఫారూఖ్,వసంత్ రెడ్డి, సంజీవులు,బాల్ రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జులుగా ప్రశాంత్,ఆరిఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నిరంతరం కష్ట పడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కలాలి సురేందర్ గౌడ్,కో -ఆప్షన్ మెంబెర్ షాహిద్ పాషా,పర్వత్ రావు,హరికిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'పార్టీలో చెత్తంతా పోయింది'



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 29** పార్టీలోని చెత్త అంతా పోయిందని.. గట్టి వాళ్లు మాత్రమే పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా జోగిపేటలో ఆంధోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలపై ఆయన తీవ్రంగా స్పందించారు.పదవులు, అధికారం, వ్యాపారాల కోసం పార్టీలోకి వచ్చిన స్వార్ధపరులు, మోసకారులే ఈ విధంగా పార్టీ మారుతున్నారన్నారు. అయితే మోసకారుల జాబితా రాస్తే అందులో మొదటి పేరు బిబీ పాటిల్‌దేనని ఆయన స్పష్టం చేశారు. ఇక మొదటి నుంచి గులాబీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలు నేటికి బీఆర్ఎస్ పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 100 పథకాల గురించి చెప్పొచ్చని.. కానీ బీజేపీ అమలు చేసిన ఒక్క పథకం గురించి చెప్పండంటూ పార్టీ శ్రేణులు ఎదుట పోచారం సవాల్ విసిరారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదని పోచారం మండిపడ్డారు.ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. దాంతో బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలంతా.. రేవంత్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకొంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు కేకేతోపాటు ఆయన కుమార్తె, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.అలాగే వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి కడియం శ్రీహరితో పాటు ఆయన కుమార్తె కడియం కావ్య సైతం హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. మరోవైపు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ప్రకటించింది. అయితే తాను పోటీ చేయడం లేదని కడియం కావ్య ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాసి మరీ స్పష్టం చేసింది. ఇటువంటి పరిస్థితులు బీఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకోవడంతో.. పోచారం శ్రీనివాసరెడ్డిపై విధంగా స్పందించారు..

## నకిలి పట్టాల గుర్తింపు బృందంతో బ్రోకర్‌లు ఎందుకూ? రాష్ట్ర చైర్మన్

**బాల్కొండ, ప్రజా జ్యోతి** నిజమాబాద్ జిల్లా బాల్కొండలో బొకస్ భూ పట్టాల బాగోతాలు ఓకొక్కటి బయటికి వస్తున్నాయి.యన్.టి.అర్. నగర్ లో నకిలీ ఇల్ల పట్టాల గుర్తింపు బృందం వెంట నకిలీ పట్టాలు అమ్మిన బ్రోకర్ లు ఎందు కూ ?అని బాల్కొండ ప్రజలు యువజన సంఘాల వారితో పాటు బాల్కొండ గ్రామాన్ని దత్తత తీసుకున్న తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్య గౌడ్ ప్రశ్నిస్తున్నారు.బాల్కొండ లోని యన్.టి.అర్ కాలనీలో ప్రభుత్వ జారి చేసిన పట్టాలు కేవలం(382) అయితే నేడు (650 ) భూ పటలు ఏలా వచ్చాయి ? ఈ నకిలీ పట్టా జారీలో ముఖ్య సూత్ర దారి అయిన బాల్కొండ రెవెన్యూ కార్యాలయంలో వి.అర్.ఏ విధులు నిర్వహించిన సృజన్ (స్వా గ్రామం బాల్కొండ మండలం ఇత్వర్ పెట్) రెవెన్యూ రికార్డ్స్ స్టోర్ రూం కి ఇంఛార్జి గా ఉండేవారు. ఆయన పని చేసిన కాలంలో నర్సింలు,జి.జి.నర్సింహ చారీ,శ్రవణ్ కుమార్,మరి కొందరి ఏం.అర్. ఓ లతో పాటు తహశీల్దార్ల సంతకాలు ఫోర్జరీ చేసి ఒక్కో ప్లాట్ పట్టా సర్టిఫికేట్ 20 నుండి 30 వేలకు భూ కబ్జా దారులకు అమ్ముకోవడం జరిగింది.ఇది ఇలా ఉండగా గత జనవరి నెలలో వి.అర్.ఏ పదోన్నతి లో సృజన్ కు ప్రమోషన్ ఉండటంతో నిజమాబాద్ జిల్లాలో ఉంటే గతంలో జరిగిన నకిలీ పట్టాల కుంభకోణానికి రెవెన్యూ డిపార్ట్మెంట్ అభాసుపాలు అవుతుందని గ్రహించి జిల్లా రెవెన్యూ అధికారులు సృజన్ ను మహబూబ్ నగర్ జిల్లా కర్ణాటక బోర్డర్ లో నారాయణ పెట్ ,బదిలీ చేశారు.బాల్కొండ లో ప్రైవేట్ 200 గజాల ప్లాట్ లక్షల్లో ఉంటే ప్రభుత్వ భూముల్లో ఖాళీ స్థలాలను ప్లాట్స్ గా చేసి వాటికి నకిలీ పట్టాలు సృష్టించిన సృజన్ ద్వారా కేవలం 20 నుండి 30 వేలకు భూ కబ్జాదారులు కోనుగొలు చేసి మళ్ళీ వాటినే బాల్కొండ ప్రజలకు 40 వేలకు పైగా అమ్ముకుంటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడంతో భూ కబ్జా దారులు మూడు పువ్వులు ఆరు కాయలు గా బాల్కొండ లో చెలామణి అవుతూ ప్రస్తుతం "బెంజి కార్లో" దర్జాగా తిరుగుతున్నారు.ఈ విషయం బాల్కొండ లోని ప్రజల అందరికీ తెలుసు.ఇలా ఎన్ .టి.అర్ కాలనీలో దాదాపు (650)బొకస్ నకిలీ పట్టాలు పొందిన వారు ఉన్నారని తెలుస్తోంది.గత వారం రోజుల నుండి సర్వే నకిలీ పట్టాలు ఉన్నాయని ఇంటింటికీ తిరిగి తూ.. తూ మంత్రంగా పట్టా కాగితాలు చూస్తున్నారు.వీరి వెంబడి భూ కబ్జాదారులు ఉండటం ఏమిటో ఎవరికీ తెలియడం లేదు.తహాశీల్దార్ల సంతకాలు ఫోర్జరీ చేసినవి లబ్ధి దారుల నుండి స్వాధీనం నకిలీ పట్టాలు ఎవరి ద్వారా వచ్చాయి ? ఎంతకు ఎవరి ద్వారా కొన్నారు ? నకిలీ పట్టాలు అమ్మిన వారి పేర్లు ఏమీ సేకరించడం లేదు.ఈ పై విషయాలన్ని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి చొరవ తీసుకోని రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా రహస్య విచారణ చేసి,భూ పట్టాలు అసలివా ? నకిలీ పట్టాలా ? అన్ని రకాల పాట్టాల ను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ ద్వారా పరిశీలన చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని ప్రజలు యువజన సంఘాల వారితో పాటు తెలంగాణ రాష్ట్ర యన్. వై.పి.,యు.యన్. వై. ఓ,శాప్ చైర్మన్ సత్యాగౌడ్ డిమాండ్ చేస్తున్నారు.

**అర్‌డిఓ లకు తెలిసిన పట్టించు కాలేదా ?**

బాల్కొండ లోని యన్.టి.అర్. కాలనీలో 2014 నుండి నకిలీ పట్టాల జారి విషయం గత అర్.డి. ఓ లతో పాటు గత పూర్వపు తహాశీల్దార్ లకు తెలిసిన గత ప్రభుత్వల మాజీ మంత్రుల ఒత్తిడి తో నకిలీ భూ పట్టాల సూత్ర దారుడిని,భూ కబ్జా దారులపై ఏ చర్య తీసుకోని కారణంగా కోట్లాది రూపాయల విలువ గల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైనాయు.ఈ విషయంలో యన్..టి. అర్. కాలనీలో 2014 నుండి నకిలీ పట్టా పట్టాలు తీసుకున్న వారిని పోలీస్ ఉన్నత అధికారుల ద్వారా విచారణ చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని లేని పక్షంలో ఈ విషయంపై రాష్ట్ర ముఖ్య మంత్రి కి స్వయంగా కలిసి ఫిర్యాదు చేస్తామని తెలంగాణ రాష్ట్ర యన్. వై .పి. ,యు.యన్. వై. ఓ,చైర్మన్ సత్యాగౌడ్ చెచ్చరించారు.

## కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** కామారెడ్డి జిల్లా జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ, జాగృతి జిల్లా అధ్యక్షా పదవికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటేష్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువకులు పెద్దబాచ్చగారి నవీన్ రెడ్డి, తాటిపాముల నితీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి తతిదరులు పాల్గొన్నారు.

## నేడు అవిశ్వాస తీర్మానం

- అవిశ్వాసానికి సరిపడా కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** కామారెడ్డి బల్దియా రాజకీయం రసవత్తరంగా సాగుతున్నది. మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి పై ఇటీవల పలువురు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీంతో అవిశ్వాస పరీక్షను ఈ నెల 30న చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో ఆదిశగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు చేశారని చాలా సార్లు ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయి. సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం వీరి ఆగడాలపై వివరించారు. ఒక దశలో చైర్‌పర్సన్‌ను మార్చాల్సిందేనని పట్టుబట్టారు.ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావడం జరిగింది. దీంతో బిఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి కామారెడ్డి పట్టణాని అభివృద్ధి చేసుకోవాలని బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కామారెడ్డి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాసు శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లు షురూ



**నాగిరెడ్డిపేట్ మార్చి 29 (ప్రజా జ్యోతి)** మండలంలోని తాండూరు కిచ్చన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తాండూర్,మెల్లకుంట తండా గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సీఈవో జైపాల్ రెడ్డి సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వరి యాసంగి పంట కొనుగోలు ధర ఏ గ్రేడ్ 2203 కాగా,సాధారణ రకం 2183 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దీనినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాయిలు,రాములు రైతులు సత్యనారాయణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదికి భక్తుల తాకిడి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 29 :** మహా పుణ్యక్షేత్రమైనటువంటి కందకుర్తి త్రివేణి సంగమ గోదావరికి భక్తుల తాకిడి ఏర్పడింది. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి శుక్రవారం ఏకాదశి కావడంతో నదికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి నదిలో స్నానాలను ఆచరించి గంగ లోని నది లో తేప్పలను వదిలి, మొక్కులను చెల్లించుకున్నారు. నదిలోని శివాలయంలో పూజలను నిర్వహించారు. సాంప్రదాయ ఆచారాల మేరకు నది ఒడ్డున పిండివంటలు చేసుకుని మొక్కులను చెల్లించారు. గోదావరి నదికి మహారాష్ట్ర మరియు జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు.

## బాల్కొండ నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్

**బాల్కొండ, ప్రజా జ్యోతి** బాల్కొండ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బోదేపల్లి గ్రామంలో బోదేపల్లి మాజీ సర్పంచ్ నోముల రవి , బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నోముల మోహన్ ఉప అధ్యక్షులు నార్ల రాజు, బిఆర్ఎస్ నాయకులు కోట మురళి ఆధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ఫస్ట్ విన్నర్ ప్రైస్ 20,001 విత్ ట్రోఫీ , సెకండ్ విన్నర్ ప్రైస్ 10,001 విత్ ట్రోఫీ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు 1500/- చెల్లించాలి, టోర్నమెంట్ లో పాల్గొనేవారు శ్రీను, 9951319128, రజినీకాంత్ 8500830354, ప్రేమ్ కుమార్ 6302297270, సంప్రదించాలని తెలిపారు.

## ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగటివ్ రక్తం అందజేత

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై రంగంపేట గ్రామానికి చెందిన నర్సవ్వ (48) కు ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో టేక్రియాల్ గ్రామానికి చెందిన రాజు సహకారంతో కెబిఎస్ కేంద్రంలో ఓ నెగెటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నెగిటివ్ రక్తానికి సంబంధించిన రక్తదాతలు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం జరుగుతుందని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని అందజేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రాజు కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ ఛైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## షబ్బీర్ అలీ ఆధ్వరంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 29.** మండలం చుక్కాపూర్ గ్రామ బిఆర్ఎస్ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు కర్రోళ్ల శేఖర్ గౌడ్ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మిను కూరి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్ గౌడ్ ,ఇందూరి నరేష్ గౌడ్ ,అనాచి బాల నర్సు, అనాచి బాలకిషన్, ఇందూరి నారా గౌడ్, ఇందూరి నర్సాగౌడ్, దేవల రాజాగౌడ్, తొర్రోళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్ విజయాన్ని ఆశీర్వదించండి



**జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ కేంద్ర పరిధిలో పట్టణములో హమాలి కాలనీలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి బీబీ పార్టీకి ఆశీర్వదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి అరుణ కవలస్, రాష్ట్ర సుదీర్ బండారి, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలింకర్ సంతోష్, (205) అధ్యక్షులు డప్పు విజయ్, (206) బూత్ అధ్యక్షులు సాయిరాం, శోభారాణి, అర్చన, శారద, అనిత, స్వామి, నిలేష్ పాలింకర్, అప్పం శ్రావణ్, టేకురి వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, మురళి, దత్తు, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## భాజాపాకు మద్దతుగా ఆలూరి

* బిజెపిలో చేరిన రాష్ట్ర యువజన అధ్యక్షులు



**జహీరాబాద్, మార్చి 29( ప్రజా జ్యోతి న్యూస్ )** వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఆలూరి ఈశ్వర్ ప్రసాద్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి బీజేపీ కి జై కొట్టారు. బుధవారం రాత్రి సంగారెడ్డి లో జరిగిన భాజపా పార్టీ ప్రచార సమావేశంలో ఎంపీ, జహీరాబాద్ భాజపా ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో ఆలూరి పార్టీలో చేరారు. ఆలూరి ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వీర శైవులు, పార్టీ శ్రేణులు భాజపా తీర్థం పుచ్చు కున్నారు. లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన ప్రధాన సంఘం నేతలు పార్టీలో చేరడం పట్ల బీబీ పాటిల్ స్వాగతం పలికి సత్కరించారు .ప్రధాని మోదీ పాలనలో దేశ భద్రత, ఆర్థిక అభివృద్ధి, కఠిన మైన నిర్ణ యాలను విజయం సాధించడం, అభివృద్ధిలో దేశాన్ని పరుగులు పెట్టడం, మోడీ పాలనకు ఆకర్షితులై భాజపాలో చేరి ఎంపీ బీబీ పాటిల్ విజయానికి శక్తి వంచన తో కృషి చేయన్నట్లు ఆలూరి స్పష్టం చేశారు. ముచ్చటగా మూడవ సారి బీబీ పాటిల్ విజయం సాధించడం తథ్యమన్నరు. పార్టీలో చేరిన వారిలో వీరేష్, సురేష్, విజయ్ కుమార్, శ్రీకాంత్, రాములు, సంగమేశ్వర్, సంతోష్, విజయ్, తదితరులు బాజపాలో చేరారు.

## సదాశివ పల్లి పాఠశాలలో సరస్వతి విగ్రహం ప్రతిష్టాపన



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 29** మండల పరిధిలోని సదాశివ పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బాలకృష్ణ సహకారంతో శుక్రవారం రోజున సరస్వతి విగ్రహాన్ని ఫసల్వాది విద్యాపీఠం మహేశ్వర సిద్ధాంతి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిద్ధాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశం బాగుండాలని నిత్యం సాంప్రదాయాన్ని గౌరవిస్తూ మంచి ఆలోచనతో మెలగాలని తెలిపారు విగ్రహ దాత బాలకృష్ణను పురోహితులు గ్రామస్తులు అభినందించారు. పురోహితులు మెట్టు రాములు శర్మ, మాజీ సర్పంచ్లు పాండ్ర శోభ నర్సింగ్ రావు, బోయిన వీరయ్య, గ్రామ పెద్దలు బోయిని జనార్ధన్, ఎగేల్లి నాగరాజు, గోవిందపల్లి జోగయ్య, గడ్డమీద చిన్న వెంకటయ్య, చెప్పేల వెంకటయ్య, నాయిని శేఖర్ గౌడ్ తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంతుల్ తండాలో తీవ్ర విషాదం

## 5 నెలల గర్భిణి, ఇద్దరు నవజాత శిశువుల మృతి

గాంధీ ఆసుపత్రిలో సంఘటన

**హుస్నాబాద్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతుల్ తండాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఐదు నెలల గర్భిణి లావుడ్యా లావణ్య (అనిత) తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అనారోగ్య పరిస్థితిలో ముందస్తుగా ప్రసవించిన లావణ్య, నెలలు నిండకుండా జన్మించిన ఇద్దరు నవజాత శిశువులు సహితం మృతి చెందడం కుటుంబంలో, గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బ్రతకడం కోసం భర్త శంకర్ తోకలిసి హైదరాబాద్ వెళ్ళిన లావణ్య అక్కడే చిన్న చితక పనులు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నాద్ధం అవుతుందని స్థానికలు తెలిపారు. ఈ క్రమంలో 5 నెలల గర్భవతి అయిన అనిత తీవ్ర అనారోగ్యానికి గురవ్వగా, గురువారం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ ఇద్దరు శిశువులకు ముందస్తుగా జన్మనిచ్చి శిశువులతో పాటు లావణ్య మృతి చెందిందారు. మృతురాలు అనిత తోపాటు ఇద్దరు నవజాత శిశువుల మృతదేహాలను ఒకే పాడే పై తీసుకెళ్లి ఒకే చోట పూడ్చి వేడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# బీఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్

- మెదక్ అసెంబ్లీలో చెల్లని హరీష్
- మామను మించిన అబద్దాల అల్లుడు
- నాయకులంతా ఆలోచించి బయటకు రావాలి
- ఎంపీ స్థానాలన్ని బీజేపీ గెలవడం పక్కా
- ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్ కుటుంబం జైలుకు
- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



ప్రజా జ్యోతి మెదక్ ప్రతినిధి : మెదక్ అసెంబ్లీ లో చెల్లని అల్లుడు హరీష్ కామారెడ్డి లో ఓటమి చవి చూసిన మామ కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకు వెళ్లడం కాయమని మెదక్ పార్లమెంట్ భాజపా అభ్యర్థి రఘునందన్ రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న టైటానిక్ షిప్ అని టైటానిక్ లాగా భారస కాలగర్భంలో కలుస్తుందని ఇప్పుడే నాయకులంతా ఆలోచించి బయటకు రావాలని పార్లమెంట్ స్థానాలన్ని బీజేపీ గెలవడం ఖాయమని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి టైటానిక్ గతి పడుతుందని అన్నారు.ఎంపీ ఎన్నికల్లో నిలబెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు.రోజుకో అభ్యర్థులను మారుస్తున్నారని కేసీఆర్ కు నాయకుల మీద విశ్వాసం కోల్పోతున్నారని తెలిపారు.మెదక్ ఎంపీ స్థానానికి ఉద్యమ కారులను,మేధావుల ను పక్కన పెట్టి కబ్జాకోర్లు బినామీ నేతలు ప్రజా సేవ ముసుగులో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నా నాయకుల కు టిక్కెట్ కేటాయించడంలో అంతర్యం ఏమిటో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ ప్రజలకు చెప్పాలన్నారు.

ఉద్యమ కారులు ప్రజాప్రతినిధులు అవమానంగా బాధపడ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసానికి ప్రతి రూపం మాజీ మంత్రి హరిశ్ రావు అని సిద్దిపేట వాసులకు హరీష్ కోసం అర్థమౌతుందని మెదక్ ప్రజలారా ఆలోచించండన్నారు. ఉద్యమ కారుడు రఘునందన్ రావు అంటే మీకు ఎందుకు భయమని బీఆర్ ఎస్ నేతలను ప్రశ్నించారు.నన్ను ఒక్క మాట అంటే నేను నాలుగు మాటలు అంటనని పేర్కొన్నారు. కామారెడ్డిలో చెల్లని కేసీఆర్ తెలంగాణలో ఎక్కడ చెల్లుతాడని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్ రావ్ జైలు కెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు.

టైటానిక్ పడవ నుంచి బయటకు రండి..నాయకులంతా ప్రాణాలు కపాడుకోవాలని సూచించారు.ప్రజలంతా గల్లీలో ఎవరున్నా సరే ఢిల్లీ లో మాత్రం నరేంద్రమోదీని కావాలనుకుంటున్నారని వివరించారు.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఆస్తుల వివరాలు వెల్లడించాలని 17 కోట్లు ఉన్నాయని చెప్పిన నువ్వు 100 కోట్ల ఆస్తుల ఎలా వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు.

మెదక్ ప్రజల బిడ్డగా ఆశే శ్వాసగా ఉండి పనిచేస్తానని, అవినీతికి తావులేకుండా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానని మెదక్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని రఘునందన్ రావు కోరారు.మెదక్ పార్లమెంట్ ఎన్నిక ఏక పక్షమేనని.. మాకు ఎవ్వరూ పోటీ లేరని బీజేపీ మెదక్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పక్కాఅని రఘునందన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, నిజాంపేట్ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బెండె వీణ, మల్లేశం, నందా రెడ్డి,శ్రీపాల్,ఆకుల రాములు, సంగమేశ్వర్ గౌడ్, భూమగౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ఉన్నా పల్లెల్లో పార్టీల ఫ్లెక్సీలు




బ్యానర్లు..మరచిపోయారా ?
కావాలనే కోడ్ ఉల్లంఘనా ?

**ఝరాసంగం, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు, సిబ్బంది అంతగా దృష్టిసారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించి నప్పటికీ కింది స్థాయి ఉద్యోగులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అన్ని చోట్లా ప్రజాప్రతినిధుల ఫొటోలు, బ్యానర్లు పూర్తిస్థాయిలో తొలగించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. ఝరాసంగం మండల కేంద్రంలో ఓ ఇంటి ప్రహరీకి జాతీయ పార్టీకి సంబంధించిన రాతలు, వాల్ పోస్టర్లు ఉండి పోయాయి. ఎన్నికల నియమావళి ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే వివిధ పార్టీలకు సంబంధించిన గోడ పత్రికలు, కటౌట్లు, గోడల పై రాసిన రాతలు తదితర వాటిని వెంటనే తొలగించాలి. కానీ ఝరాసంగంలో మాత్రం వాటిని అమలు చేయడంలో అధికారులు తీవంగా నిర్లక్ష్యం వహించారు. వారి ఫొటోలు, పోస్టర్ లను అంతటా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా అగ్నిగుండాలు బోనాలు

రెండవ రోజు కొనసాగిన జాతర ఉత్సవాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 29** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద రెండవ రోజైన శుక్రవారం రోజున జాతర ఉత్సవాలు కొనసాగాయి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఆలయ పూజారి శివప్ప ఆధ్వర్యంలో శివసత్తుల నృత్యా లతో డప్పు వాయిద్యాలతో ఘనంగా అగ్నిగుండాలు జరిపారు మహిళలు ఆలయ పూజారి అగ్నిగుండాలలో నడుచుకుంటూ అమ్మవారి చుట్టూ ప్రదర్శన చేశారు అనంతరం భక్తులు బోనాలు అమ్మవారికి సమర్పించారు ఈ సందర్భంగా ఈవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం రోజున అగ్ని గుండాలు బోనాలు గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని శనివారం రోజున బండ్ల ఊరేగింపు ఆదివారం రోజున పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురుగాకాకుండా త్రాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లుచేయడం జరిగిందన్నారు కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి ఏఎస్ఐ శ్రీనివాస్ విట్టల్ ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలలో ఎలాంటి అలజడలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయిలు సాయగౌడ్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు మల్లేశం గోపాల్ రెడ్డి గ్రామ ప్రముఖులు ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు సుదూర ప్రాంతాల నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్య రవాణాపై పకడ్బందీగా చెక్పోస్టుల నిర్వహణ



* జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో గురువారం మహీంద్రా గెస్ట్ హౌస్ లో మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ లో భాగంగా సబ్-డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో వుండాలని, గ్రేవ్, నాన్ - గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలపై తగు సలహాలు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందు బాటులో ఉంటూ,ప్రస్తుతం జరుగు తున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిరంతరం ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. నేర నియంత్రణలో, జరిగిన నేరాన్ని చేదించడంలో సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో,ప్రధాన కూడళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తుకు దోహదపడే సీసీ కెమెరాల ఆవశ్య కతను ప్రజలకు తెలియ జేయాలన్నారు. జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ కుల సంఘాల వారు ముందుకు రావాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో సీసీ కెమెరాలు ఎంత గానో దోహద పడతాయన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో, పెట్రోల్బంలలో, ధాబా లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునెలా సంబంధిత యజమాను లకు తెలియజేయాలని ఎస్ హెచ్ ఓ లకు సూచనలు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కేడి, సస్పెక్ట్ ల కదలికలపై నిఘా వుంచి, అలవాటు పడిన నేరగాళ్ల నుండి, సత్ప్రవర్తన కోరుతూ బైండోవర్ చేయలని ఎస్ హెచ్ ఓలకు సూచించారు. జిల్లా ప్రజలందరు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ఎవరు కూడా ఇతర పార్టీలను గాని వ్యక్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదన్నారు.18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని సూచించారు. జిల్లా ప్రజలు ప్రలో బాలకు గురికాకుండా తమ యొక్క విలువైన ఓటును స్వేచ్ఛగా వినియో గించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. సమీక్షా సమావేశంలో జహీరాబాద్ డీఎస్పీ రామ్ మోహన్ రెడ్డి, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, రూరల్ ఇన్స్పెక్టర్ నాయిమోద్దీన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్,సబ్-డివిజన్ ఎస్ హెచ్ ఓలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా నర్సింలు ఎన్నిక




**రాయపోల్ మార్చి 29(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పుర్ర నర్సింలు మాదిగను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ (మాదిగ రాజకీయ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఎన్ రమేష్ కుమార్ మాదిగ తెలిపారు గురువారం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పుర్ర నర్సింలుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుర్ర నర్సింలు మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి మాదిగ జాతి హక్కులు,ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ లో పని చేయడం జరుగుతుందని తన పనితనాన్ని గుర్తించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నిస్వార్థంగా జాతి శ్రేయస్సు కోసం పనిచేస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలకు మేరకు మాదిగ ప్రజలను చైతన్యం చేస్తానని, మాదిగల హక్కుల ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోతానని ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలందర్ని ఏకతాటి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎల్లమ్మ జాతర

* అంగరంగ వైభవంగా కనువిందు చేసిన ఎల్లమ్మ నాటక ప్రదర్శన
* పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు
* భారీగా తరలివచ్చిన భక్తులు



**జహీరాబాద్ మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో మార్చి 26 నుండి 28 వరకు ఆలయ నిర్వాహకుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు. మంగళ వారం అమ్మవారికి బోనాలు, గురు వారం ఎడ్లబండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ రెండు భాగాలుగా నాటక ప్రదర్శన కనువిందు చేసింది. స్థానిక గ్రామంతో పాటు మండల్ జహీరాబాద్ పరిసర ప్రాంత భారీగా తరలివచ్చారు. జాతరకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా రెండు రోజులపాటు అన్నదానం ఏర్పాటు చేశారు. గురువారం ముగింపు కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు, అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు కుమార్ స్వామి, ఎంపీటీసీలు శంకరమ్మ కృష్ణ, రజిని ప్రియ సంతోష్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంత రావు పాటిల్, మండల్ ఎంపిటిసిల ఫారం అధ్యక్షుడు శంకర్ పాటిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు, మండల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాంపూర్ ప్రకాశం, గ్రామ పెద్దలు శంకర్ రాజ్ కుమార్, రవి, షెట్కర్ శేఖర్, శంభుని జగదీశ్వర్, బాలరాజ్, సుధాకర్, బాబన్న, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట లో గోటి తలంబ్రాల కార్యక్రమం

అద్బుతంగా నిర్వహించిన గజ్వేల్ లోని రామకోటి సంస్థ

**రాయపోల్ 29 ప్రజా జ్యోతి:** రామాయణంపేట లోని భద్రాచలంలో శ్రీరామనవమి కల్యాణానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే వాడుతారు. గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు శుక్రవారం విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ఆధ్వర్యంలో అశోక్ సింగల్ శిశు మందిర్ లో గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామనామాన్ని స్మరణ చేస్తూ గోటితో ఒడ్లను ఒలిచి రామభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ గారు పాల్గొని మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. మా ఆహ్వానం మేరకు మా గ్రామానికి వచ్చి మమ్మల్ని గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశ భాగ్యాన్ని కలిగించ్చారని రామకోటి రామరాజును భక్తులందరూ అయోధ్య మందిర జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గోటి తలంబ్రాలు మొదటిసారిగా మా గ్రామానికి తీసుకొచ్చి మమ్మల్ని కూడా శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలు పంచుకునే మహాభాగ్యాన్ని కల్గించిన రామకోటి రామరాజు భక్తి అపూర్వమని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజన అధ్యక్షులు అంతలక్ష్మి, పుట్ట మల్లేశం, వేలూరు రవేందర్, ముత్యాలు, రమణ, లక్ష్మీ నారాయణ, చంద్రకళ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 10 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కొడంగల్ మార్చి 29 ప్రజా జ్యోతి న్యూస్ :
కొడంగల్ నియోజకవర్గం, దౌల్తాబాద్ మండల%శీ%, చల్లాపూర్ గ్రామంలో ఏప్రిల్ 10న ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి చల్లాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే



యాదయ్య కుమారుడు నవపేట్ %వీస్రా% రవికాంత్ ను కలిసి ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని చల్లాపూర్ అంబేద్కర్ సంఘం సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యు.రమేష్ బాబు, అంబేద్కర్ సంఘం సలహాదారుడు గట్టుపల్లి నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బడే%శీ%పల్లి భాస్కర్, చల్లాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు శ్యాంసుందర్, భూమి రాములు, కోస్గి దస్తప్ప, గౌరీ గల కృష్ణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ అరెస్ట్

- రిమాండ్ కు తరలింపు
- వివరాలు వెల్లడించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి

తాండూర్ మార్చి 29 ప్రజా జ్యోతి:
తాండూరు పట్టణంలో నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ గా ప్రజలను మోసం చేస్తున్న మహమ్మద్ అంజు ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. ఓ మహిళాను అసభ్యంగా ప్రవర్తించి బెదిరించి వీడియోను సోషల్ మీడియలో



పోస్ట్ చేయడంతో ఈ నెల 11న ఓ మహిళా ఇచ్చిన ఫిర్యాదు మేరకు నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ పై నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇట్టి కేసులో భాగంగా శుక్రవారం రోజున అట్టి నేరస్థుడు అహ్మద్ అలియాస్ అంజు ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అహ్మద్ అలియాస్ అంజు వయస్సు 46 తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన నేరస్తుడు గత కొద్దిరోజులుగా పోలీసులకు చిక్కకుండా తప్పించు తిరుగుతున్నాడని చెప్పారు. దీంతో తాండూర్ పోలీస్ లు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టగా మహబూబ్నగర్ జిల్లా ఉద్దండాపూర్ లో నేరస్తుడిని అదుపులకి తీసుకున్నట్లు వెల్లడించారు . ఇట్టి నేరస్తుడికి ఆర్.ఎం.పి సర్టిఫికెట్ కానీ, ఫాస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కానీ లేకుండానే రోగులకు తెలిసి తెలియని వైద్యం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో గుర్తించామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం

పరిగి, మార్చి 29 : (ప్రజా జ్యోతి)
హైదరబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం



లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ప్రకటించడం చాలా సంతోషంగా భావిస్తున్నాను అని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను పరిగి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, జడ్పిటిసి హరి ప్రియ ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్స్, దోమ శ్రీశైలం పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ నియామకం

శేరిలింగంపల్లి,మార్చ్ 29(ప్రజాజ్యోతి):
పార్టీని పటిష్టం చేయడానికి డివిజన్ కు సంబంధించిన ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పజెప్పడం ఎడివిజన్ల వారిగా కోర్ కమిటీస్ ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు. శుక్రవారం శేరిలింగంపల్లి



నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయం మసీదు బండ కొండాపూర్ లో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి,నియోజకవర్గ ప్రబారి శ్రీనివాస్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, కన్వీనర్ రాఘవేంద్రరావు,కార్యవర్గ సభ్యులు రవీంద్రావు,నరేష్ ఆధ్వర్యంలో వివిధ కమిటీలను ఏర్పాటు చేసి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి నీ పార్లమెంటుకు పంపి మరొకసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయడమే మన ధ్యేయంగా పెట్టుకొని పనిచేయాలని పిలుపునిస్తూ రానున్న వారం రోజుల్లో డివిజన్ మీటింగ్స్ ఏర్పాటుచేసి ఆ తదుపరి బూత్ కమిటీస్ పై దృష్టి ఇతర పార్టీల నుండి జాయినింగ్,సీనియర్ నాయకులను కలవడం టిఆర్ఎస్, కాంగ్రెస్ ఇతరత్రా పార్టీ నాయకులను కలిసి ఈసారి నరేంద్ర మోడీ కి ఓటు వేయాలని అభ్యర్థించడం ఇలా పలు అంశాలపై చర్చించి ఏక అభిప్రాయానికి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెంట్ కార్పోరేటర్స్, మహిళా మోర్చా,యువ మోర్చా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు - క్రైస్తవులు ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలు

–బైబిల్ సందేశం మిచ్చిన పాస్టర్ భాస్కర్

తాండూర్ మార్చు 29 ప్రజా జ్యోతి:
తాండూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 2024 సంవత్సరాల క్రితం లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రభువు వారు మనకోసం పుట్టాడని గుడ్ ఫ్రైడే రోజున సిలువ చేయబడి మరల తిరిగి పునరుద్దారుడై లేస్తాడని తాండూర్ మండలం అంతారం మెథడిస్ట్ చర్చి పోస్టర్ భాస్కర్ క్రైస్తవులకు బైబిల్ సందేశం ఇచ్చారు. శిలువపై వ్రేలాడుతున్న ఏసుక్రీస్తు ప్రభువుకు ఎడమ వైపున ఒక్కరు ,కుడివైపున ఒక్కరు ఇద్దరూ బందిపోటు దొంగలను శిలువకు వ్రేలాడా దీసినట్లు బైబిల్ వాక్యానుసారంగా క్రైస్తవులకు తెలియ జేశారు. సిలువపై ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలలో మొదటి మాటగా ఏసు తండ్రి వీరు ఏమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని చెప్పాను అనే మాటను వినిపించారు. రెండవ మాటగా నాతో కూడా మీరు పరదేశిలలో నందువని



నిశ్చయముగా చెప్పుచున్నాను అనే మాట ఉన్నట్లు తెలియ పర్చారు. మూడవ మాటగా అమ్మ నీ కుమారుడు ఇదిగో నీ తల్లి అని ఏసుక్రీస్తు ప్రభువు తల్లి అయినా మరియమ్మకు తెలియజేసిన మాటను గుర్తు చేశారు. నాలుగవ మాటగా నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి అని ఐదవ మాటగా నేను దప్పి కొనిచున్నాను మధ్యాహ్నం సమయంలో శిలువపై వ్రేలాడుతున్న ఏసుక్రీస్తు ప్రభువు దాహం తీర్చలేని పరిస్థితి దాపురించిందని చెప్పారు. ఆరవ మాటగా సమస్తమైనది సిల్వపై రక్తం కారుస్తూ ప్రాణం వదిలిన సమయంలో అన్న మాటలు గుర్తు చేశారు. చివరగా ఏడవ మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఏసు క్రీస్తు ప్రభువు వారు మరణం పొందినట్లు బైబిల్ సందేశం ద్వారా వినిపించారు. సరిగ్గా మూడు గంటల సమయంలో చర్చిలో క్రైస్తవులందరూ నిశ్శబ్దమైన వాతావరణంలో ప్రార్థనలో ఉండగా 33 సార్లు టింగ్ టింగ్ మనే గంట చప్పుడు వినిపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటల వరకు అనేకమంది క్రైస్తవ భక్తులు ఉపవాస ప్రార్థనలు చేశారు. ఇట్టి బైబిల్ సందేశంలో సంఘ పెద్దలు, కమిటీ సభ్యులుక్రైస్తవులు పాల్గొన్నారు.

## 55వ ఐక్య రాజా సమితి సమావేశంలో పాల్గొన్న మెట్టు సాయి సంపత్

బషీరాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి
జెనీవాలో జరిగె 55వ ఐక్య రాజా సమితి మానవ హక్కులు సమావేశంలో 2 వారాల పాటు పాల్గొన్నా, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామానికి చెందిన






మెట్టు సాయి సంపత్ 55వ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమావేశంలో మాట్లాడుతూ "వాతావరణ మార్పు మరియు ఆహార భద్రతపై దాని ప్రభావం" పై ప్రసంగించాను విదేశీ కలుపు మొక్కల నియంత్రణ పై ప్రపంచ దేశాలు అనుసరించాల్సిన అంశాల పై సూచనలు అభిప్రాయాలు అందించాను.
ప్రస్తుతం వ్యవసాయ రంగంలో విదేశీ కలుపు మొక్కల విజృంభనతో రైతులు ఉక్కిరి బిక్కి అవుతున్నారు, ఇప్పటికే కూలీల కొరత, అధిక కూలీల ఖర్చులతో రైతులు సతమతమవుతున్నారు, ఇట్టి సమస్యలు అధిగమించేందుకు చవకగా కలుపు నివారణకు రైతులు రసాయనిక కలుపు మందులను విచక్షణారహితంగా ఉపయోగించడం, తద్వార నేల, నీరు మరియు వాతావరణ%శీ% ప్రభావితం అవుతోంది పైగా కలుపు సంహారకాలు ప్రత్యేక కలుపు లక్ష్యంగా లేవు, ఇవి పశుపక్ష్యాల ఆహార ప్రాధాన్యతలపై ప్రభావం చూపుతుంది. విదేశీ కలుపు మొక్కల వ్యాప్తిని మనం పరిష్కరించలేకపోతే అది ఆహార అభద్రతకు దారి తీస్తుంది సహజ పద్ధతులు ద్వార పరిష్కరించకపోతే అది వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చుతుంది. రాబోయే రోజుల్లో వ్యవసాయంలో నిలదొక్కుకోవడం కష్టం, యువతకు ప్రభుత్వం నుంచి సహకారం కావాలి, విదేశీ కలుపు మొక్కల నివారణను ఉపాధి హామీ పథకంతో జోడించి ఈ కార్యక్రమాన్ని 6-8 సంవత్సరాల పాటు స్థిరంగా అనుసరిస్తే విదేశీ కలుపు అంతరించి ఆహార అభద్రతను అధిగమించగలం. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో భాగంగా అప్రదాన్యత కార్యకలాపాలు చేస్తూ వేల కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారుఅనిఅన్నారు.

## ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా ప్రతిబింబ్ థీమ్ డే వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :
శేరిలింగంపలి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీలోని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో శుక్రవారం స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రతిబింబ్ థీమ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తరగతుల వారీగా మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి, వారికి సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ కాన్సెప్ట్, డాన్స్ ప్రోగ్రామ్స్, స్కిట్ ప్రోగ్రామ్ లలో ఆసక్తిగా విద్యార్థులు పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, అదేవిధంగా విద్యార్థుల సబ్జెక్టుల నుండి పలు




అంశాలను తీసుకొని, వాటికి స్పీకింగ్ అండ్ డాన్సును జోడించి వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా వాటర్ సైకిల్, ఫైవ్ ఎలిమెంట్, ఎలక్ట్రో మాగ్నెటిజం, జంక్ ఫుడ్స్, సేవ్ సాయిల్, సేవ్ గంగా, మ్యాథ్స్ మ్యాజిక్, ట్రాఫిక్ సిగ్నల్, ఫండమెంటల్ రైట్స్, వివిధ రకాల వృత్తులు, సోలార్ సిస్టం, పార్ట్స్ ఆఫ్ స్పీచ్ , సేవ్ బర్డ్స్ వంటి వాటి గురించి ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ వేడుకకు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు తో పాటు వారి సతీమణి సురభి దుర్గా వాణి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఇన్చార్జ్ లు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే క్రాస్ ర్యాలీ

బాలానగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :
గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ దైవ పార్ధనాల నడుమ



కార్యక్రమం ప్రారంభమైంది. గుడ్ ఫ్రైడే సందర్భంగా మానవాళి మనుగడ కోసం సిలువ మరణం పొందిన యేసుక్రీస్తు స్మరించుకున్నారు. ప్రేమ, దయ, జాలి, కృప, కరుణ యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందేశాలుగా పాస్టర్ శ్రీనివాస్ వివరించారు. మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి లేచిన కథాంశంతో నిర్వహించిన క్రాస్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. స్థానిక ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్ నగర్ పురవీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ లోని మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లెమెంట్, జెరుషం ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్ పర్యవేక్షణలో కొనసాగింది.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు

- కనీస వసతులు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్న ఆర్టీసీ ఏఈ తిరుపతిరెడ్డి.
- మంచినీటి కోసం వేస్తున్న బోరు.

నవబుపేట్ మార్చి 29 (ప్రజా జ్యోతి)
ఈనెల మార్చి 13న నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ కనీస అవసరాల గురించి ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై ఆర్టీసీ అధికారులు స్పందించారు. వికారాబాద్ ఆర్టీసీ ఏఈ తిరుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నవబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ను అభివృద్ధి దశలోకి తీసుకు వెళ్లేందుకు మొదటగా మంచినీరు అవసరము కోసం బోరు వేయడం జరుగుతుందని తెలిపారు. బస్టాండ్ యొక్క గద్దులను మరమతుతోపాటు ప్రజలు సేద తీర్చుకోవడానికి కావలసిన కనీస అవసరాలు కూడా సమకూరుస్తామని తెలిపారు. మహిళలకు బాత్రూం ఏర్పాటు చేసే విషయంలో కూడా ప్రభుత్వానికి ప్రపోజర్ పంపిస్తామని తెలిపారు. బస్టాండ్ చుట్టూ కూడా ప్రహరీ గోడను నిర్మించేందుకు బస్టాండ్ లో ఉన్న గదులు పాడైపోయిన వాటిని మరమ్మతులు చేయడం కోసం నవపేట్ యొక్క బస్టాండ్ అభివృద్ధికి కావలసిన వాటిని సమకూర్చేందుకు ఉన్నత అధికారులకు ప్రపోజర్ పంపిస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నందున బస్టాండ్లో వారికి సేద తీర్చుకోవడం, మలమూత్ర విసర్జనకు ఇబ్బంది కలగడం వలన వారికి బాత్రూములు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బస్టాండ్ వల్ల ఎవరికి ఇబ్బందికరంగా మారకుండా అందరికీ అన్ని



రకాలుగా సౌకర్యాలు ఉండేలా ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఇందుకోసం మంచినీరు చాలా ముఖ్యమైనది కాబట్టి శుక్రవారం రోజున మంచినీరు కోసం బోరు వేయడం జరుగుతుందని తెలిపారు.

## దేశంలోని నంబర్ వన్ ట్రాక్టర్ సోనాలికా

సికిందర్ డిఎల్ఎక్స్ డిఐ 60 టార్క్ ప్లస్ ట్రాక్టర్ ను విడుదల

శేరిలింగంపల్లి,మార్చ్29(ప్రజాజ్యోతి):
దేశంలోనే నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా




ట్రాక్టర్స్.వ్యవసాయ యాంత్రీకరణ దిశగా పరివర్తనాత్మక మార్గాన్ని ఎంచుకోవడానికి ఉత్సాహంగా ఉంది.తన తాజా కార్యక్రమం %ఉచ39బీ%వన్ నేషన్, వన్%ఉచ39బీ% కింద కొత్త వైభవాన్ని ప్రారంభించింది.ఒకే ధరకు ట్రాక్టర్.. భారత్ లో హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణిని విస్తరిస్తున్న సోనాలికా తన లేటెస్ట్ 'సికిందర్ డిఎల్ఎక్స్ డీఐ 60 టార్క్ ప్లస్ మల్టీ-స్పీడ్'ను ప్రవేశపెట్టింది. కంపెనీ ప్రత్యేక ధర రూ.8,49,999 (ఎక్స్-షోరూమ్).. ఈ విధంగా డిజైన్ చేయబడింది. కఠినమైన నేలలో కూడా అద్భుతమైన పనితీరు కొరకు అత్యుత్తమ టార్క్ ని అందిస్తుంది, ఇది గొప్పగా చెప్పుకుంటుంది.కేటగిరీలో అతిపెద్ద ఇంజన్ మరియు కఠినమైన 10 డీలక్స్ ఫీచర్లు ఆన్-ఫీల్డ్/ఆఫ్-ఫీల్డ్ అప్లికేషన్ల సమయంలో పనితీరు. వీటికి కొత్తగా చేరిక సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణిని కూడా కంపెనీ నుంచి విడుదల చేయనున్నారు.పంజాబ్ లోని హొషియార్ పూర్ లో ప్రపంచ నంబర్ వన్ ట్రాక్టర్ ప్లాంట్.సోనాలికా యొక్క సరికొత్త లాంచ్ - సికిందర్ డిఎల్ఎక్స్ డిఐ 60 టార్క్ ప్లస్ మల్టీ స్పీడ్ ట్రాక్టర్ ఇది దాని అత్యంత ప్రశంసలు పొందిన సికందర్ డిఎల్ఎక్స్ సిరీస్కు ఒక విప్లవాత్మక అదనంగా ఉంది.మోయడం సోనాలికా వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తూ,కొత్త ట్రాక్టర్ అతిపెద్ద 4 సిలిండర్ ను కలిగి ఉంది.4,709 సిసి హెచ్ డిఎమ్ ఇంజన్,సాటిలేని 275 ఎన్ఎమ్ ను అందిస్తుంది.టార్క్.అత్యాధునిక 12ఎఫ్ం12ఆర్ మల్టీ-స్పీడ్ ట్రాన్స్ మిషన్ తో షటిల్-టెక్ సాంకేతికత,మెరుగైన 5%+% హైడ్రాలిక్స్, ఇది లిఫ్ట్ సామర్థ్యంతో లోడ్ చేయబడింది.2,200 కిలోలు,140ం సెట్టింగ్ లు. ఎల్ఈడీ డీఆర్ఎల్ హెడ్లైట్, ఎల్ఈడీ టెయిల్ లైట్, ప్రో ప్లస్బం పర్, డీలక్స్ సీటు,పవర్ స్టీరింగ్, సోనాలికా సికందర్ డిఎల్ఎక్స్ డిఐ 60 మల్టీ-స్పీడ్ ట్రాక్టర్ బహుళ అప్లికేషన్ లకు వన్-స్టాప్ సొల్యూషన్ గా ఉంటుంది. ప్రత్యేకమైన భారతీయ వ్యవసాయ అవసరాలను తీర్చడానికి రూపొందించిన పనిముట్లు.ఉత్తేజకరమైన కొత్త లాంచ్ గురించి తన ఆలోచనలను పంచుకున్న రామన్ మిట్టల్, జాయింట్ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ..మా కొత్త చొరవ'వన్ నేషన్,వన్ ట్రాక్టర్ ధర'ను ప్రారంభించండి మరియు మా ఆటను ప్రదర్శించండి మారుతున్న పరిశ్రమ 1 వ ఆవిష్కరణ - సోనాలికా సికిందర్ డిఎల్ఎక్స్ డిఐ 60 ప్లస్ మల్టీ-స్పీడ్ - ఇది రైతులు ఎంచుకునే సౌలభ్యం మరియు చురుకుదనాన్ని అందిస్తుంది.అత్యుత్తమ.ఇది భారతీయ ట్రాక్టర్ పరిశ్రమలో పనితీరు ప్రమాణాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది.

## ఎలిమ్ ఎమ్.బి. చర్చిలో ఘనంగా 'గుడ్ ఫ్రైడే' వేడుకలు

బాలానగర్, మార్చి 29 (ప్రజా జ్యోతి) :
ఎలిమ్ ఎమ్.బి. చర్చ్ బాలానగర్ లో శుక్రవారం గుడ్ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రార్థనలు కొనసాగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు పాస్టర్ వద్ద దైవ ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం యేసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో భక్తులు ప్రత్యేక ప్రార్థనలతో ధ్యానించారు.
ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవ్. జి.కే. ప్రసాద్ దైవసందేశం అందించారు. శిలువ పై యేసు క్రీస్తు పలికిన తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించి, ప్రభువైన యేసుక్రీస్తు కల్వరి శిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచన కలిగిందన్నారు. యేసు క్రీస్తు ను సిలువ వేసిన రోజునే క్రైస్తవులు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటిగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటామన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలిమ్ ఎమ్.బి. చర్చి లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి యేసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా యూత్, మహిళా కమిటీ వారు ప్రత్యేక గుడ్ ఫ్రైడే గీతాలను ఆలపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ ఎంజే. పరంజ్యోతి, కార్యదర్శి సుదర్శనం, కోశాధికారి సంజీవ్, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రామగుండంలో తుగ్లక్ పాలన

– అభివృద్ధిపై స్పష్టత ఇవ్వాలి – రెండు రోజులపాటు రైతు నిరసన దీక్షలు
– మాజీ ఎమ్మెల్యే కోరుకంటి




**గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి)** రామగుండం నియోజకవర్గంలో తుగ్లక్ పాలన నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు .గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతంలో పాలకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఈ క్రమంలో చిరు వ్యాపారులకు అన్యాయం జరిగితే తాము ఊరుకోబోమని హెచ్చరించారు. ఓల్డ్ అశోక్ థియేటర్ టాకీస్ పరిసర ప్రాంతంలో రాత్రికి రాత్రి పోలీసు పహారాలో కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని , సింగరేణి యాజమాన్యం గాని, కార్పొరేషన్ అధికారులు గాని కాంగ్రెస్ నాయకులు ఎవరు కూల్చి వేశారు స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు.కనీసం ఒక సమావేశం ఏర్పాటు చేయకుండా,ముందస్తు నోటీస్ ఇవ్వకుండా ఇష్టానుసారంగా కూల్చడం సరి కాదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు తలెత్తయని తలెత్తాయని చందర్ వాపోయారు. రైతుల బాధను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆక్షేపించారు. ఈ విషయంపై శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు దీక్ష చేపట్టినట్లు చెప్పారు. మంథని రామగుండం నియోజకవర్గాలలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని మార్గాల పద్ధతులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు .విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్ ,పిటి స్వామి ,మాదాసు రామమూర్తి ,మెతుకు దేవరాజు ,కృష్ణవేణి, బొడ్డు రవీందర్ ,పీచర్ శ్రీనివాస్ , పర్లపల్లి రవి ,జే వి రాజు,దొమ్మేటి వాసు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక గాంధీ నగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షులు మోదిగంటి దామోదర్ రెడ్డి దివంగత నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్య దర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దశ నుండి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను నెమరు వేసుకున్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు.పార్టీ రామగుండం మున్సిపల్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు, నాయకులు గుండబోయిన ఓదెలు, కంది చంద్రయ్య, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి వాజిద్, పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రం అంకిరెడ్డి, నాయకులు చిటికెల రాజలింగం, పెగడపల్లి రాజనర్స్, కంది చంద్రయ్య, రాష్ట్రమహిళా నాయకురాలు నా రెడ్డి స్వరాజ్యం, కోసి నర్మద పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి)** సిరిసిల్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసి, యస్సీ, యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు అన్న పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు.పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు.సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్లనిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందాన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, టీ,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాజయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడేప్ లక్ష్మీ నారాయణ, కొనరావుపేట జడ్పీటిసి అభ్యర్థి మోతె బాలవ్వ, పట్టణ కోశాధికారి మోతె స్నేహారెడ్డి,పంజా బాలరాజు, మిద్దె ప్రకాష్, జెట్టి కొమురయ్య, గుజ్జె అశోక్, పండుగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా
# సోషల్ మీడియా పోస్ట్లపై పోలీస్ ప్రత్యేక నజర్

– విద్వేషకర పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు సోషల్ మీడియాలో పెట్టే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం
– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి)** ప్రజలు, యువకులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పోస్టులు పెట్టవద్దని, అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఈ మేరకు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు.**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ…ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. వాట్సప్ గ్రూప్ లలో విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మెసేజ్ లు పోస్ట్ చేసిన ఫార్వార్డ్ చేసిన ఫార్వార్డ్ చేసే వారితో పాటు గ్రూప్ అడ్మిన్ ల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ తరువున అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ముఖ్యంగా యువత వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నియమితులైన జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

– సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**మెట్పల్లి ప్రతినిధి మార్చ్ 28 ( ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డిని అధిష్టానం ప్రకటించినందుకుగాను శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు. వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి అయిన టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తా చాటుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన జీవన్ రెడ్డి రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అలంకరించి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనుక్షణం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుంటూ ప్రజల అభివృద్దే తన ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేసే గొప్ప నాయకుడని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



**జగిత్యాల, మార్చి 29 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ సెక్రెటరీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సలహాదారులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులను తదితరులను జీవన్ రెడ్డి కలిశారు.

# సమాచార హక్కు చట్టం నిర్వీర్యం..

– ఓ అధికారికి తగ్గట్టుగా చట్టాన్ని రూపొందించుకొని నోటీసులు జారీ చేశాడని సమాచార హక్కు చట్టాన్ని మండల పంచాయతీ అధికారి తుంగలో తొక్కుతున్నాడని ఆరోపిస్తున్న సిసిఆర్ జోనల్ సెక్రెటరీ నేవూరీ రత్నాకర్



**కోనరావుపేట మార్చి 29 (ప్రజాజ్యోతి):** సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఓ మండల పంచాయతీ అధికారి తనకు తగ్గట్టుగా చట్టాన్ని రూపొందించుకొని నోటీసులు జారీ చేశాడని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్ జోనల్ సెక్రెటరీ నేవూరి రత్నాకర్ ఆరోపించాడు. ఈ సందర్భంగా నేవూరి రత్నాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయాలని నేవూరి రత్నాకర్, యశోద రాజు సయ్యద్ సలీం అను ముగ్గురు సిసిఆర్ సభ్యులము మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. ఏప్రిల్ నెలలో ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు ఏదో ఒక రోజు రికార్డులు తనిఖీ చేసుకోవచ్చునని అధికారులు నోటీసులు జారీ చేశారని అన్నారు. కానీ తనకు అధికారులు పంపిన నోటీసులో ఒకే వ్యక్తికి మాత్రమే రికార్డు తనిఖి కి అనుమతి ఇస్తామని, రికార్డు తనిఖీ సమయంలో ఫోటోలు, వీడియోలు తీయడం అనుమతించబోమని, నోటీసులో మండల పంచాయతీ అధికారి పేర్కొన్నారని రత్నాకర్ తెలిపారు. కాగా రికార్డుల తనిఖీకి ఒక్కరమే దరఖాస్తు చేసుకోలేదని ముగ్గురు వ్యక్తులు దరఖాస్తు చేసుకున్నామని, రికార్డుల తనిఖీ సమయంలో దరఖాస్తుదారులు కెమెరాలు ,వీడియోలు, ఫిల్ములు వినియోగించుకోవచ్చునని కేంద్ర సమాచార శాఖ చీఫ్ కమిషనర్ వహజత్ హబీబుల్లా 03 ఆగస్టు 2006న తీర్పును ఇచ్చారని, అంతేకాకుండా రికార్డులను దరఖాస్తు దారుడు ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చునని 31 జనవరి 2007న కేంద్ర సమాచార కమిషన్ మరోసారి తీర్పును వెలువరించిందని, ఒకవేళ రికార్డులలో ఉన్న సమాచారం తనిఖీ సమయంలో దరఖాస్తుదారునికి అర్థం కాకపోతే నిపుణుల సహాయం కూడా తీసుకోవచ్చునని కేంద్ర సమాచార కమిషన్ తీర్పును వెలువరించిందని తెలిపారు.కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పులను, జీవోలను అనుసరించకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా నోటీసులు జారీ చేసిన మండల పంచాయతీ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు.

## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ పై సొంత పార్టీలో అసంతృప్తి

– టికెట్ ఇవ్వలేదని గుర్రుగా మాదిగలు



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 29:** పెద్దపల్లి పార్లమెంట్ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ నుండిఎంపీ టికెట్ఇవ్వడంతో సొంత పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అదేకుటుంబానికి చెందిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు తన తండ్రి అయినగడ్డం వివేక్కు చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు అదే కాకుండా వివేక్ కుమారుడు గడ్డం వంశి కి ఎంపీ టిక్కెట్ ఇవ్వడం వల్ల గతంలో నుండి పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు టిక్కెట్లు పదవుల కొరకు పార్టీలు మారే వీరికి టికెట్లు ఇస్తే పార్టీ కొరకు పని చేసిన మా సంగతి ఏంటని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే భవిష్యత్తు లేదని కొందరు పార్టీ మారే పరిస్థితి లేకపోలేదు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అత్యధిక ఓటర్లు ఉన్నమని మాదిగలు ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ మాదిగలకే ఇవ్వాలని మొదటి నుండి డిమాండ్ చేస్తున్నారు అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం మాల కులానికి చెందిన గడ్డం వంశి కి టికెట్ కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి మాదిగలసత్తా ఏంటో చూపించాలని ముందుకు సాగుతున్నారు ఇదే దుస్థితి కొనసాగితే గడ్డంవంశీకి ఎదురీత తప్పడం లేదు ఈ ఆందోళనలు ఎప్పుడు సద్దుమనుకుతాయి లేదా ఎంత దూరం తీసుకెళ్తాయో వేచి చూడాల్సిందే.

## వొడితల ప్రణవ్‌కి సోలార్
# ఫ్యాన్ క్యాప్ బహుకరించిన వొడితల అభిమాని



**జమ్మికుంట,మార్చి29( ప్రజా జ్యోతి):** వేసవి కాలంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వేడి నుండి ఉపశమనం పొందేందుకు వొడితల వీరాభిమాని సాదుల రాంబాబు బహుకరించారు.. వేసవిలో చల్లదనం పొందుటకు దుబాయ్ నుంచి ప్రత్యేకమైన సోలార్ ఫ్యాన్ తెప్పించి క్యాప్ లో సోలార్ ఫ్యాన్ ని ఏర్పాటు చేసి వోడితల ప్రణవ్ కు సింగపూర్ లో తన నివాసంలో బహుకరించారు.అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోలార్ ఫ్యాన్ టోపీని ఉగాది సందర్భంగా అందజేసేందుకు అవకాశం కల్పించాలని ప్రణవ్ ను కోరాగా వెంటనే స్పందించిన ప్రణవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద కి వెళ్లుటకు అనుమతి తీసుకుంటానని హామీ ఇచ్చారు.




## 1.60 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, మార్చి 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండల%శీ% కల్వచర్ల గ్రామానికి చెందిన రెండ్ల సుమలత కు 2.60 ఎల్ వో స ఇప్పించారు. మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలము కల్వచర్ల గ్రామానికి చెందిన రైన్ల సుమలత కు న్యూరో సమస్యకి సంబంధించిన1.60 ఎల్ ఓ సి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి ఒక లక్ష 60 వేల ఎల్ వో సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.

## నూతనంగా ఎన్నికైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్

- కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్



**జమ్మికుంట, మార్చి29( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గురువారం నూతనంగా ఎన్నికైన గోస్కుల శ్రీనివాస్ ని శుక్రవారం కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. అత్యధిక మెజారిటీతో గెలిచిన గోస్కుల శ్రీనివాస్ ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి అభినందించారు... ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ జవాజి కుమార్ జెకె, నియోజకవర్గ ముదిరాజ్ యువజన నాయకులు జవ్వాజి చిరంజీవి,పిల్లి తిరుపతి లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి)** సిరిసిల్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసి,యస్సీ,యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు అన్న పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు. పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్లనిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందాన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్లనిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందాన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, టీ,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాజయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడేప్ లక్ష్మీ నారాయణ, కొనరావుపేట జడ్పీటిసి అభ్యర్థి మోతె బాలవ్వ,పట్టణ కోశాధికారి మోతె స్నేహారెడ్డి,పంజా బాలరాజు,మిద్దె ప్రకాష్,జెట్టి కొమురయ్య,గుజ్జె అశోక్,పండుగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

– డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి : లోక కరుణామయుడు ఏసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తుగా నిర్వహించే పండుగ గుడ్ ఫ్రైడే అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పాత పాల్వంచ రామానందతీర్థ కాలనీ లోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల పాల్గొని క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాస్టర్ అనిల్ బాబును కొత్వాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల



మాట్లాడుతూ.. శాంతికి, సామరస్యానికి చిహ్నం అయిన జీసస్ బలిదానా దినాన్ని యావత్ ప్రపంచం గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి రక్ష అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుర్రం వెంకటేశ్వర్లు (జీ.వీ), తంబళ్ళ వెంకట నారాయణ, గడదేసి ప్రభాకర్, వాసుమల్ల సోమయ్య, గుర్రం జానయ్య, కాంగ్రెస్ పార్టీ ఎల్ డీ ఎం కన్వీనర్ బద్ది కిషోర్, నాయకులు కాపా శ్రీను, వజ్జల రాము, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సూపరిండెంట్ కు సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు

పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి : టి వి వి పి ఆస్పత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 5 నెలలుగా జీతాలు లేక చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు జీతాలు సకాలంలో రాక కార్మికులు కుటుంబాల పోషణ ఎల్ల తీయలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్



కార్మికులకు 1వ తేదీ జీతాలు చెల్లిస్తామని చెప్పి ఉన్నారని, ఆ హామీని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుండి నిరవేదిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో బి కే యం యు జిల్లా సహాయ కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నరపు వెంకటేశ్వర్లు, ఎస్ కె పాషా, రామకృష్ణ, కనకదుర్గా, అజయ్, నాగలక్ష్మి, పద్మ, స్వరూప, జ్యోతి, రము, దినేష్, గోపాల్, రామకృష్ణ, సుజాత, రుక్మిణీ, హుస్సేన్, సత్యవతి, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణ

కొత్తగూడెం క్రైమ్, మార్చి 29, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు . గురువారం హైదరాబాదులోని గాంధీ భవన్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందించారు . ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో




రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను త్రికరణ శుద్ధితో పార్టీ ఆదేశాలను పాటిస్తూ , పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకొని పార్టీ పురోభివృద్ధికి , ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తానని , రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు . రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు . లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు , రాష్ట్ర మంత్రివర్గానికి , శ్రీమతి రేణుక చౌదరికి , జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , తుమ్మల నాగేశ్వరరావుకు , జిల్లా అధ్యక్షుడు పోడెం వీరయ్య కు , ఎమ్మెల్యే కోరం కనకయ్యకు , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు , తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కోదుమూరి దయాకర్ రావు కు , జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావుకు , జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావులి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు . వీరి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్యవైశ్య ప్రముఖులు , సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు .

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి.

ఖమ్మం మార్చి 29 ప్రజాజ్యోతి. ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం అర్బన్ బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో ఆయన పాల్గొని,అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.



అదేవిధంగా రఘునాథపాలెం మండలం పుఠానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఖమ్మం కేంద్రంగా ఆసుపత్రుల నయాదందా

### విచ్చల విడిగా ఆస్పత్రుల నిర్వహణ

### పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు

- ఒక చరిత్ర కలిగి న ఐఎంఏ కు మచ్చ తెచ్చేలా కొందరి చర్యలు
- నకిలీ వైద్యులతో రోగులను దోచుకుంటున్న వైనం
- డీఎంహెచ్ఓ తనిఖీలో వెల్లడ్కైన నిజాలు
- పలు ఆస్పత్రులు సీజ్ చేసిన డీఎంహెచ్ఓ
- అక్రమాలను సహించం: డీఎంహెచ్ఓ

ఖమ్మం ప్రతినిధి మార్చ్ 29 ప్రజాజ్యోతి

**పేరుకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చేసేవి అబార్షన్లు..**

పలువురి ఫిర్యాదులతో తనిఖీకి వెళ్లిన డీఎంహెచ్ఓ డా.మాలతికి హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉన్నట్టుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్గా పెద్ద బోర్డు ఏర్పాటు చేసి అందులో యదేచ్ఛగా అబార్షన్లు చేస్తున్నట్టు గుర్తించారు. అందునా సరైన వైద్యులు లేకపోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగింది. దీంతో వెంటనే స్పందించిన డా.మాలతి సదరు హాస్పిటల్ను సీజ్ చేసి తాళం వేయించారు. ఇలా ఖమ్మం గుమ్మంలో నానాటికీ పెరుగుతున్న ప్రయివేటు వైద్య రంగాన్ని కొందరు కేటుగాళ్లు డబ్బు సంపాదనే ధ్యేయంగా ఖమ్మం నగరానికి మాయని మచ్చ తెస్తున్నారు.

**ప్రయివేటు వైద్యరంగానికి మచ్చ తెస్తున్న కేటుగాళ్లు..**

విద్య, వైద్య రంగాల్లో జంట నగరాలకు దీటుగా ఖమ్మం జిల్లా కేంద్రం నానాటికీ విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే వైద్య రంగంలోనూ అనేక రకాల ఆస్పత్రులు ఖమ్మం కేంద్రంగా నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ మన్ననలు అందుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాయి. అందుకు గాను ప్రయివేటు వైద్య రంగానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బాధ్యతగా వ్యవహరిస్తూ ఒక మంచి వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. కానీ కొందరు ధనార్జనే ధ్యేయంగా ఐఎంఏకు ఏమాత్రం సమాచారం లేకుండా, పుట్టగొడుగుల్లా పుట్టి ప్రజల జీవితాలతో చెలగాటం అడుతున్నాయి. ఈ కోవలోకి వచ్చినవే ఇప్పుడు మనం చర్చించుకున్న ఉదంతాలు. కోవిడ్ మొదటి దశ, రెండో దశలో జిల్లాలో అనేక మంది కోవిడ్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వేళ ఖమ్మం జిల్లా ఐఎంఏ బాధ్యతగా వ్యవహరించింది. మానవత్వంతో ప్రయివేటు వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా కోవిడ్ సమయంలో వైద్య సేవలు అందించారు. జిల్లా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు గాను టెలిమెడిసిన్ను నిర్వహించి రాష్ట్రంలోనే సాక్షాత్తూ ముఖ్యమంత్రి, పలువురు మంత్రుల చేత ప్రశంసలు అందుకుంది. ఇలాంటి ఐఎంఏకు మచ్చ తెచ్చేలా కొందరు గుర్తింపులేని హాస్పటల్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో చులకన భావం కలిగిస్తున్నాయి.

**పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్లు...**

ఇక సంతానం లేని దంపతుల కలలు సాకారం చేస్తామని పెద్దపెద్ద హోర్డింగులతో ఖమ్మం నగరం అంతటా కలర్ ఫుల్ ప్రకటనలు గుప్పిస్తూ సంతానం కోసం కోటి ఆశలతో వచ్చే దంపతులను నిలువు దోపిడీ చేస్తున్నట్టు ఏకంగా రాష్ట్ర స్థాయి వైద్యారోగ్య శాఖ అధికారులకు, కమిషనర్కు పలు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఇటీవల ఖమ్మంలో హైదరాబాద్ బృందం మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఖమ్మంలో ఫెర్టిలిటీ సెంటర్ల పేరుతో జరుగుతున్న దారుణాలు గుర్తించి అవాక్కయ్యారు. పక్కాగా అనుమతులు ఉన్నది కేవలం ఆరు లోపే ఉంటే అనధికారికంగా 15 ఆస్పత్రుల వరకూ ఉండటం విశేషం. వీరంతా పూర్తిస్థాయి అనుమతుల్లేకుండా.. ఇటీవలే పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాం..డీడీలు తీశాం..అతిత్వరలోనే అనుమతి వస్తుందన్న సాకుతో

**మన గుండెల మీద స్టెత్ పెట్టినప్పుడు.. మందుల చీటీ రాసినపుడు.. సూది మందు వేసినపుడు..చెయ్యెత్తి ఎక్స్రే ఫిల్మ్ను చూసినపుడు..ఆపరేషన్ బల్లమీద మరేం పర్వాలేదని రోగికి ధైర్యం చెప్పినప్పుడు.. డిశ్చార్జీ సమయంలో ఇక నుండి జాగ్రత్తగా ఉండండి.. అని భుజంపై చెయ్యేసి చెప్పినప్పుడు..మన కండ్ల ముందు వైద్యుని రూపంలో ఉన్న ఒక దేవుడినే చూస్తాం.. అందుకే వైద్యో నారయణోహరి: అంటారు.. మరి అలాంటి దేవుళ్లే కొందరు కాసులకు కక్కుర్తి పడి గర్భస్త శిశువులను చిదిమేస్తే.. వైద్య వృత్తికి సంబంధం లేని వ్యక్తులు వైద్యులుగా చెలామణి అవుతూ.. ఉద్యమాల గుమ్మం ఖమ్మం నగరం నడిబొడ్డున తమ వికృత రూపం ప్రదర్శిస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇబ్బడి ముబ్బడిగా అస్పత్రులు నెలకొల్పి ఏమాత్రం అనుమతుల్లేకుండా. నకిలీ వైద్యులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే.. మరీ ముందడుగేసి గర్భస్త శిశులను పరీక్షించి, ఆడ మగా అంటూ చెప్పకూడని విషయాలు బయటికి చెపుతూ ప్రభుత్వ నిబంధనలు, గౌరవ న్యాయస్థానం ఆదేశాలు గాలికొదిలేస్తే.. అంతెందుకు.. గడువు ముగిసిన మందులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటుంటే వారిని ఏమనాలి..? అందుకే ఖమ్మం నడిబొడ్డున యదేచ్ఛగా జరుగుతున్న ఈ వికృత చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అనేక ఫిర్యాదులు అందాయి. పక్కా సమాచారంతో డీఎంహెచ్ఓ డా.మాలతి తన సిబ్బందితో కలిసి వెళ్లి గర్భ విచ్ఛిత్తికి పాల్పడుతున్న ఆస్పత్రిపై దాడి చేసి రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని సీజ్ చేశారు. అదే హాస్పిటల్ పక్కన పాజిటివ్ హెూమియోపతి పేరుతో ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్పై వచ్చిన ఫిర్యాదులపై మందులు తనిఖీ చేసి సీజ్ చేశారు.**

పక్కాగా సంతానం లేని దంపతులతో బిజినెస్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల కండ్ల ముందే సంతాన సాఫల్య కేంద్రం పేరుతో వెలిసిన భారీ హోర్డింగులను పట్టించుకోని అధికారులు తీరా హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందం తనిఖీకి రావడంతో అప్పటికప్పుడు పర్యవేక్షించి తూతూ మంత్రంగా ఫెర్టిలిటీ పేరుతో నిర్వహిస్తున్న రెండు ఫెర్టిలిటీ సెంటర్లకు అనుమతులు సరిగా లేవని సీజ్ చేశారు. కానీ వీటికన్నా లక్షల రూపాయల వ్యాపారం చేసే ఫెర్టిలిటీ సెంటర్లు ఇంకా పదిహేను వరకూ ఉన్నాయని అధికారులు గుర్తించకపోవడం బాధాకరమని చర్చ జరుగుతోంది. చాలా మంది అసలు వైద్యులే లేకుండా కేవలం గైనకాలజిస్టులతోనే దర్జాగా






సంతాన సాఫల్య కేంద్రం అని బోర్డులు పెట్టి సంతానం లేని దంపతులే టార్గెట్గా వారి పీఆర్ఓలను గ్రామాల్లోకి పంపి మూడు పువ్వులు, ఆరు కాయలుగా వైద్యాన్ని వ్యాపార మయం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. అందుకే ఖమ్మం నగరంలో విచ్చల విడిగా సంతాన సాఫల్య కేంద్రంగా పేరు చెప్పుకుని కాసులు పిండుకుంటున్న ఆస్పత్రులపై తనిఖీలు చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు.

**అక్రమాలకు పాల్పడిన ఆస్పత్రులను వదలం....**

**ఖమ్మం డా, మాలతి, డీఎంహెచ్ఓ, ఖమ్మం.**

ఖమ్మం నగరంలో గతం కన్నా భిన్నంగా పలు ఆస్పత్రులు అనుమతుల్లేకుండా, సరైన పత్రాలు లేకుండా, కొన్ని ధృవీకరణ పత్రాల్లేకుండా అస్పత్రులు నిర్వహిస్తున్నట్టు రుజువైంది. ఒకటి రెండు చోట్ల అబార్షన్లకు పాల్పడుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి వాటిపై చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ఫెర్టిలిటీ సెంటర్లపై కూడా తనిఖీలు జరిగాయి. ఇప్పుడు మరికొన్ని ఆరోపణలు వస్తున్న ఆస్పత్రులపై కూడా నిఘా ఉంచాం.. అక్రమాలకు పాల్పడే ఆస్పత్రులను వదిలిపెట్టం.. చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ఇక నుండి నిత్యం ఇలాంటి హాస్పిటళ్లపై నిఘా పెంచుతాం. అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తాం.

## ఏప్రియల్ 3 నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు

స్వామివారి కళ్యాణ విశేషాలతో విడియో టీజర్ ఆవిష్కరణ

పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) నందు ఏప్రియల్ 03 నుండి ఏప్రియల్ 6వ తేది వరకు జరుగు వార్షిక కళ్యాణంలో భాగంగా ఏప్రియల్ 04న జరుగు



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మంగళ వాయిద్యాలతో మామిడి తోర్నాపాకు సాక్షిగా ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఫణిరాజచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి సంప్రదాయ బద్దంగా పాల్వంచ పట్టణంలోని సుమారు 800 నుండి 1000 మంది ముత్తైదువులతో పసుపుకొట్టి స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలిపారు. అదే విధంగా స్వామి కళ్యాణ విశేషాన్ని తెలుపు వీడియో టీజర్ ను సబ్బెళ్ళ గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షుడు ఆరుట్ల లక్ష్మణాచార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ గౌరవ అధ్యక్షుడు పసుమర్తి



వెంకటేశ్వరరావు, కోశాధికారి తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షుడు పిట్టా లక్ష్మిరెడ్డి, సలహా మండలి సభ్యులు బండి వెంకటేశ్వరు, కంతాల వెంకటేశ్వరరావు, సంక్రాంతి రవి, వేమూరి వేంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మిట్టపల్లి నర్సింహారావు, సిలుమోజు సురేంద్రచారి, కిలరు పురుషోత్తం, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, చనుమోలు శ్రీనివాసరావు, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పాయపూరు పెద్ద చెరువు పాస్ పుస్తకాలపై విచారణ జరిపించండి

సర్వే నిర్వహించి భూములను స్వాధీనం చేసుకోవాలి

### ఆర్డీవోకు ఆయకట్టు రైతుల ఫిర్యాదు

కల్లూరు మార్చి 29(ప్రజా జ్యోతి): మండలం లోని పాయపూరు పెద్ద చెరువు ముంపు భూములలో



అక్రమంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులపై పాస్ పుస్తకాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పాయపూరు చెరువు ఆయకట్టు రైతులు కోలేటి శ్రీను,గజ్జల కృష్ణయ్య, ఎన్ వీరన్న,నుంసావత్ చందు, రాములు ధరావత్ రామకృష్ణ , నూన్ సావత్ అమ్ము ,ధరావత్ రాంబాబు,నుంసావత్ నాగులు కల్లూరు ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పాయపురు చెరువు ఆయకట్టు రైతులు శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ చెరువు ఆక్రమణ విషయంపైఆర్డీవోకు ఫిర్యాదు చేసామన్నారు.పాయపూరు పెద్ద చెరువు ముంపు గురయ్యే లోతట్టు భూములకు అక్రమంగా పట్టాలు చేయించుకుని,పాస్ పుస్తకాలు పొందిన రైతులు అదే చెరువు మట్టి త్రవ్వి భూముల ఎత్తు పెంచుతున్నారని అదేవిధంగా చెరువుకు మూడు వైపుల నుండి కట్టలు పోయటం వల్ల చెరువు నానాటికి కుచించుకుపోతుందని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు.107 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు ఆయకట్టులో సుమారు 400 ఎకరాల భూములు సాగుతున్నాయని రైతులు పేర్కొన్నారు.అక్రమంగా పట్టాలు పొందిన కొంతమంది వ్యక్తులు చెరువు శిఖం, ముంపు భూములను ఆక్రమించుకొని మట్టితోలి ఎత్తు పెంచడంతో చెరువు వైశాల్యం చాలావరకు తగ్గిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.పాయపూరు పెద్ద చెరువు కు సంబంధించిన సుమారు 70 ఎకరాలకు పైగా అక్రమార్కుల ఆధీనంలో ఉందని రైతులు స్పష్టం చేశారు.వెంటనే సర్వే నిర్వహించి చెరువు సంబంధించిన భూమిని అక్రమార్కుల నుండి స్వాధీనం చేసుకొని,అక్రమ పద్ధతుల ద్వారా పహానిలో ధరణిలో నమోదయిన పొందిన పాస్ పుస్తకాల ను వెంటనే రద్దు చేయాలని రైతులు ఆర్డీవోను కోరారు.

## తల్లాడలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..

హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ, మార్చి 29 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ లూర్దుమాత పుణ్యక్షేత్ర దేవాలయంలో రెవ.రెండ్ ఫాదర్ అజయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని తల్లాడ విచారణలో ఉన్నటువంటి ఎనిమిది గ్రామాలు సంఘస్తులందరూ భక్తిశ్రద్ధలతో పవిత్ర సిలువమార్గంలో ఆ ప్రభువు వారి పలికినటువంటి ఏడు మాటలు ధ్యానించుకుంటూ క్రైస్తవులందరును క్రీస్తు జ్యోతి కాలేజీ నుండి తల్లాడ విచారణ దేవాలయం వరకు సిలువ ప్రదక్షిణలు చేశారు. తొలుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అంబేద్కర్ నగర్ గ్రామంలో గుట్టపై శిలువమార్గం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తల్లాడ పట్టణంలో యేసుక్రీస్తు మోసిన సిలువను



అనుసరిస్తూ ఆమె కూడా శిలువ మోశారు. విచారణ గురువులు.ఫాదర్ అజయ్ జోసెఫ్ ఈ లోక పాప పరిహారంనకై దేవుని ప్రణాళిక దానికి నెరవేర్చటానికి ఏసుక్రీస్తు ప్రాణాలు అర్పించాడు అని ఫాదర్ తెలియపరిచి ఉన్నారు.విచారణ గురువులు, సహాయ గురువులు సిస్టర్స్ సంఘ పెద్దలు సంఘస్తులు దీక్ష సహోదరి సహోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున పండ్లు పంపిణీ చేసిన చిన్నారి

### అభినందిస్తున్న ప్రజలు

కారేపల్లి, మార్చి29, ప్రజా జ్యోతి సింగరేణి గ్రామానికి చెందిన చిన్నారి బన్వితా శ్రీ వినూత్నంగా తన పుట్టినరోజు వేడుకలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసింది. సింగరేణి గ్రామానికి చెందిన గంగరబోయిన మురళి సునీతా దంపతుల చిన్న కుమార్తె బన్విత శ్రీ శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసింది. చిన్నారి తన బాబాయి గంగరబోయిన సాయి పూర్ణరావు, అక్క దర్శిని శ్రీ తో కలిసి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేయాలని ఆకాంక్షించింది వెంటనే వారి సహకారంతో ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేసింది. యూకేజీ చదువుతున్న చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఇలా సామాజిక కోణంలో చేసుకోవడం పట్ల అక్కడ చిన్నారి వయసు చిన్నది కానీ మనసు మాత్రం పెద్దది అంటూ పలువురు బన్వితశ్రీ ని అభినందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామీణ ఉపాధిహామీ పథకం
# కూలీ పెంపు

మొదటిపేజీ తరువాయి..

కూలి రూ.300కు పెరగనుంది. ఈ నిర్ణయంతో మండలంలో 11,079 వేల మంది కూలీలకు లబ్ది చేకూరనుంది. ఇదిలా ఉంటే ఉపాధిహామీ పథకం నిర్వ హణలో కేంద్ర ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చింది.ఇప్పటికే సాఫ్ట్ వేర్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుని పనిదినాల లక్ష్యాలు కేటాయింపులను పర్యవేక్షిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రాల వారీగా పెంచిన రోజువారి వేతన రేటును ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని సూచించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో 50 లక్షల మందికిపైగా ఉపాధి కూలీలకు ప్రయోజనం దక్కనుంది. పనులకు వచ్చే కూలీల సంఖ్య ఆధారంగా గ్రామం, మండలం, జిల్లా లక్ష్యాలను నిర్దేశిస్తుండగా రాష్ట్ర ప్రభు త్వం పనిదినాలు పెంచేది.మూడేళ్లుగా ఈ లక్ష్యాల మేరకు కూలీలకు పనులు కల్పిస్తున్నారు. ఇదిలా ఉంటే గతేడాది ఉపాధి హామీ పథకం కూలీని రూ. 15 మాత్రమే పెంచారు. అయితే ఈసారి ఎక్కువగా పెంచారు. పెరిగిన కొత్త వేతనం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.కాగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలనే లక్ష్యంతో కేంద్రం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఏడాదికి 100 రోజులు పని కల్పించడమే ఈ పథకం ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 25వ తేదీ ఆగస్టు 2005న ప్రారంభించింది. ఈ పథకాన్ని తీసుకొచ్చిన ప్రారంభంలో దినసరి వేతనం రూ. 87.50 కాగా ప్రస్తుతం రూ. 272కి పెరిగింది. తాజాగా రూ. 28 పెంచి రూ. 300 ఇవ్వనున్నారు.



# అసలు కుర్చీ మడత పెట్టడమంటే ఇదే!

హైదరాబాద్,మార్చి29(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుర్చీ మడత పెట్టి పార్టీ గేట్లు ఎత్తేశారు! అసలు అంతకు ముందు ఆయన లో వున్న ఆ టెంపర్, ఆ పవర్ చూసి మహా నాయకులు వాడేసుకున్నారు కానీ, ఒక మంత్రి పదవి లేదా ఒక కార్పొరేషన్ పదవి మచ్చుకు కూడా ఇవ్వలేదు! ఇంచుమించు 20 ఏళ్ల రాజకీయ అనుభవం లో ఏమాత్రం పదవులు అందుకోకుండా ముఖ్యమంత్రి అయిన చరిత్ర రేవంత్ రెడ్డిదే! పైగా మహా సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఒక్క ఓటు శాతం లేని నేతలు సైతం అప్పుడప్పుడు పేపర్ పులులై గాండ్రిస్తు ఉంటారు! ఆ గాండ్రింపు బిఆర్ఎస్, టీడీపీ లో వినిపించే అరుపులు కాదు! సీటు మడత పెట్టేస్తారేమో అన్నంత భీకర శబ్దం తో కూడి ఉంటుంది!

అలాంటి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి టిపీసీసీ చీఫ్ పగ్గాలు చేపట్టి ఉరుములు ఉరిమించినా, పిడుగులు పడేసినా ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కుర్చీ అతనిదే అని ఎవరూ పెద్దగా ఊహించలేదు! ఊహకు కూడా రాలేదు! ఆ మహా సముద్రంలో బోలెడు తిమింగలాలు ఉన్నాయి, ఈ చిన్న కొర్రమీనుకు కుర్చీ ఎవరిస్తారు ఎందుకిస్తారు అనుకున్నాం కానీ, పార్టీని గెలిపించి హైదరాబాద్ లోనే ఉండి ముఖ్యమంత్రి అని ఢిల్లీలో ప్రకటన వచ్చేలా చేసి తన తడాఖా చూపించాడు! పరిపాలన అనుభవం లేకున్నా వంద రోజుల పాలనతో భరోసా ఇచ్చాడు!

అటు అసెంబ్లీ లో, ఇటు బయట కూడా "కుర్చీ ముచ్చట మూన్నాళ్ళే" అంటూ రెచ్చగొట్టడాలు, రెచ్చిపోవడాలు మొదలయ్యాయి! కడియం శ్రీహరి, కె. కేశవరావు లాంటి వాళ్ళకు కూడా మింగుడు పడలేని రాజకీయం అది! మన ముందు వచ్చి కింగ్ అయిపోయాడనే మాట వీళ్లనే కాదు టీడీపీ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లాంటి అన్ని పార్టీల్లోను హాట్ హాట్ చర్చ! అయినా 99 రోజులు తట్టుకుని



వందో రోజు తొలి గేటు ఎత్తేశాను అని ఏకంగా మీడియా మీట్ లో ప్రకటించడం ఏదయితే ఉందో దాన్నే కుర్చీ మడత పెట్టి... అనొచ్చు! అక్కడ చేరిన మీడియా ప్రతినిధులకు అ సమావేశం ముగిసిన తరువాత గానీ తెలియలేదు! ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపి రంజిత్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి మరీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా మీట్ కు వచ్చారని తెలిసి అవాక్కయ్యారు!

గత తొమ్మిదిన్నరేళ్లు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎక్కడుంటే అక్కడే పక్కన కుర్చీలో కూర్చుని కనిపించే మేధావి సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కె. కేశవరావు మళ్ళీ కాంగ్రెస్ కు వస్తారని ఎవరైనా ఊహించారా? 84 ఏళ్ల వయసులో ఆయన అలా ఎందుకు చేస్తారని అనుకుంటాం! ఆయన కుమార్తె విజయలక్ష్మి ని హైదరాబాద్ మేయర్ చేసినా, ఎనిమిది పదుల వయసులో ఆయన్ని రాజ్యసభకు పంపించినా, ఫార్మ్ హౌస్ ముచ్చట్లలో ఆయనకే ప్రధాన కుర్చీ ఇచ్చినా ఆయన మాత్రం ఇవాళ రేవంత్ రెడ్డిని కలిశారు! కలిసే ముందు అందరిలా ఏదో రాజీనామా లేఖ కాకుండా నేరుగా కెసిఆర్ కే చెప్పి నేను వెళుతున్న అని ప్రకటించారు. "ఎవరు వెళ్లినా ఓకే కానీ, నీకేం తక్కువ చేశాను" అని కెసిఆర్ అసహనం వ్యక్తం చేసినా వినలేదు! అది కెకె రాజకీయం! "కాంగ్రెస్ లో ఎదిగాను, ఇక కాంగ్రెస్ లోనే చనిపోతాను" అంటూ సోనియా గాంధీతో మాట్లాడి లైన్ క్లియర్ చేసుకున్నా, దీని వెనుక స్కెచ్ అంతా రేవంత్ రెడ్డి దే అని వేరేగా చెప్పక్కరలేదు! కుర్చీ మడత పెట్టి కొట్టడమంటే ఇలాగే ఉంటుంది!

ఇక కడియం శ్రీహరి సీనియర్ రాజకీయ దిగ్గజం! అసెంబ్లీలో ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షంలో మాట్లాడేది, ఢీ అంటే ఢీ అనేది ముగ్గురే! ఒకరు కడియం శ్రీహరి, రెండు కేటీఆర్, మూడు హరీష్ రావు! ఇందులో ముందు శ్రీహరి కుర్చీ మడత పెట్టాలి! మడత పడే రకం కాదు! అయినా మడత పెట్టేశారు! కుమార్తె కావ్య కు వరంగల్ ఎంపి సీటు కెసిఆర్ కేటాయించిన తరువాత మడత పెట్టడం అంత ఈజీ కాదు! అయినా రేవంత్ రెడ్డి మడత పెట్టి తన మార్క్ చూపించారు. శ్రీహరి, కావ్య ఇద్దరూ బై చెప్పేసారు, రేపు కాంగ్రెస్ కండువా కప్పుకుని వరంగల్ నుంచే పోటీకి సిద్ధం అవుతున్నారు! ఇది కదా కుర్చీ మడత పెట్టడమంటే! ఈ లెక్కన చూస్తుంటే ఈ ఎన్నికల లోపు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి క్యూ కట్టే పరిస్థితి కనిపిస్తోంది! పైగా అక్కడ అన్ని గేట్లు ఎత్తి కుర్చీ మడత పెట్టి సిద్ధంగా ఉన్నారు! చూద్దాం ఏం జరుగుతుందో!

## లెబనాన్‌పై ఇజ్రాయిల్
# వైమానిక దాడి

మొదటిపేజీ తరువాయి..

దక్షిణ లెబనాన్ లోని బజురియేలో జరిగిన స్ట్రైక్స్‌లో అలీ అబ్దెల్ హసన్ నైమ్ మరణించాడని వెల్లడించింది. ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా దాడులకు ఇతను ప్లాన్ చేసినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ప్రకటించింది. ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం ప్రారంభం తర్వాత హమాస్‌కి మద్దతుగా లెబనాన్ నుంచి హిజ్బుల్లా మిలిటెంట్లు ఇజ్రాయిల్ ఉత్తర ప్రాంతంపై తరుచుగా దాడులకు



పాల్పడుతున్నారు. ముఖ్యంగా రాకెట్లను ఉపయోగించి ఇజ్రాయిల్ భూభాగంపై దాడులు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే శుక్రవారం తెల్లవారుజామున ఉత్తర సిరియాలోని అలెప్పో నగరంపై ఇజ్రాయిల్ భీకరదాడులు చేసింది. ఈ దాడుల్లో 38 మంది మరణించారు. ఇందులో ఐదుగురు లెబనీస్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా సభ్యులు ఉన్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ టెర్రరిస్టులు దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో 1200 మందిని హతమార్చడంతో పాటు మరో 240 మందిని బందీలుగా గాజాలోకి పట్టుకెళ్లారు. అయితే, అప్పటినుంచి ఇజ్రాయిల్ ఆర్మీ గాజాపై తీవ్రంగా దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికే 30 వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించారు. మరోవైపు ఇజ్రాయిల్‌పైకి ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా దాడులు చేయిస్తుందని ఇజ్రాయిల్ ప్రధాన ఆరోపణ. హమాస్, హిజ్బుల్లాకు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ సహకరిస్తున్నారని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్ తన సరిహద్దుల్లో ఉన్న లెబనాన్, సిరియా ప్రాంతాలపై తరుచుగా దాడులకు పాల్పడుతోంది.

## మాండ్య నుంచి బరిలో
# కుమారస్వామి

మొదటిపేజీ తరువాయి..



ప్రకటించారు. మాండ్య నుంచి కుమారస్వామి పోటీ చేస్తున్నారు. మాండ్యతో పాటు హాసన్, కోలార్ నియోజకవర్గాలకు కూడా అభ్యర్థులను వెల్లడించింది. హాసన్ నుంచి ప్రస్తుత ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, కోలార్ నియోజకవర్గం నుంచి ఎం. మల్లేష్ బాబు బరిలో నిలిచారు.కర్ణాటకలో బీజేపీ-జేడీఎస్ మధ్య పొత్తు కుదిరింది. లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగా బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా జేడీఎస్ మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తోంది. దీంతో శుక్రవారం జేడీఎస్ అధిష్టానం అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. కుమారస్వామి ప్రస్తుతం చన్నపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే ఈసారి ఆయన పార్లమెంట్‌కు వెళ్లాలని భావించారు. దీంతో మాండ్య నుంచి కుమారస్వామి బరిలోకి దిగుతున్నారు.ఇదిలా ఉంటే ఇటీవలే కుమారస్వామికి హార్ట్ సర్జరీ జరిగింది. ఆయన ఆరోగ్యం కుదిటపడడంతో లోక్‌సభ బరిలోకి దిగుతున్నారు. దాదాపు పదేళ్ల విరామం తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో చిక్కబల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇక ప్రజ్వల్ రేవణ్ణ.. జేడీఎస్ అధ్యక్షుడు, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు, కుమారస్వామి మేనల్లుడు. వరుసగా రెండోసారి హాసన్ నుంచి బరిలోకి దిగుతున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి రాజకీయ అరంగేట్రం చేశారు. ఇక కోలార్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా ఎం. మల్లేష్ బాబు నిలిచారు. 2023 ఎన్నికల్లో బంగారుపేట (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎన్ నారాయణస్వామి చేతిలో ఓడిపోయారు. కుల సమీకరణలతో పాటు పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పార్టీ అభ్యర్థులను ప్రకటించినట్లు జేడీఎస్ ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. 2019 ఎన్నికల్లో కుమారస్వామి కుమారుడు నిఖిల్ మాండ్య లోక్‌సభ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుమలత అంబరీష్ విజయం సాధించారు. ఈసారి కుమారస్వామిని పోటీకి ఒప్పించడంలో బీజేపీ హైకమాండ్ కీలక పాత్ర పోషించిందని తెలుస్తోంది. ఇక బీజేపీ పోటీ చేస్తున్న 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ 24 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను వెల్లడించింది. కర్ణాటకలో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 26న దక్షిణ కర్ణాటక నియోజకవర్గాలకు మొదటి దశలో.. మే 7న ఉత్తర కర్ణాటకలో రెండో దశలో పోలింగ్ జరగనుంది. మొత్తం దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. చివరి విడత జూన్ 1న జరగనుంది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

# అమెరికా, జర్మనీ బాటలో నడిచిన యూఎన్..

మొదటిపేజీ తరువాయి..

ఆశ్చర్యానికి గురిచేస్తోంది. భారత్ సహా ఎన్నికలు జరగనున్న అన్ని దేశాల్లోనూ ప్రజల రాజకీయ, పౌర హక్కులకు రక్షణ ఉంటుందని తాము ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోని గుటెరస్ అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశంలోనైనా స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం ప్రజలకు ఉంటుందని తాము ఆశిస్తున్నట్లు వెల్లడించారు. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంతో దేశంలో నెలకొన్న పరిస్థితులపై దూజారిక్ ను ఓ విలేఖరి అడగగా ఆయన పై విధంగా స్పందించారు. దీంతో ఈ విషయం మరోసారి ప్రపంచ దేశాలకు



చర్చనీయాంశంగా మారింది.కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఇప్పటికే జర్మనీ, అమెరికా వంటి అగ్రదేశాలు స్పందించాయి. అయితే అమెరికా కేజ్రీవాల్ అరెస్ట్ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల స్తంభనపై కూడా వ్యాఖ్యలు చేసింది. దీంతో ఇది భారత్ అంతర్గత వ్యవహారం అని.. వీటిలో ఇతర దేశాల జోక్యం అవసరం లేదని భారత ప్రభుత్వం ఆ దేశాలకు వెల్లడించింది.భారత అంతర్గత విషయాలను, ఆయా దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని గట్టిగానే సమాధానం చెప్పింది. ఈ విషయంలో అమెరికా రెండోసారి వ్యాఖ్యలు చేయడంతో ఆ దేశ దౌత్యవేత్తకు కూడా సమన్లు జారీ చేసింది. అయితే ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి కూడా స్పందించడంతో భారత్ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

# మెదక్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

మొదటిపేజీ తరువాయి..


ఆ దినమున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈ రోజు ప్రత్యేకత. చర్చి ప్రేసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు. ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. గుడ్ ÷-రెల్గ÷డే సందర్భంగా మెదక్ డయాసిస్ పరిధిలోని పలు జిల్లాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సంచలనం..

మొదటిపేజీ తరువాయి..

టెలిగ్రాఫ్ యాక్ట్ కింద నమోదైన తొలి కేసుగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు గుర్తింపు పొందింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. కేసులో ఏ3గా ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏప్రిల్ 11వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతన్ని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న కొద్దీ రోజురోజుకీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఎవరెవరు భాగస్వాములు అయ్యారనే విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో ఒక్కో విషయం వెల్లడిస్తున్నారు.



ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాలు నేతలు, పారిశ్రామిక వేత్తలను టార్గెట్ చేసుకుని ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ప్రణీత్ రావు తెలిపారు. ఈ కేసులో తనతో పాటుగా నాటి ఇంటెలిజన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావును ఏ1గా గుర్తించి కేసు నమోదు చేశారు. ప్రణీత్(ఏ2), సిటీ టాస్క్ ఫోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును(ఏ3), భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ భుజంగరావును ఏ4గా, తిరుపతన్నను ఏ5గా గుర్తించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఏ3గా ఉన్న రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును అరెస్ట్ చేసిన పోలీసులు, మిగతావారిపై దృష్టి పెట్టారు. మరో ముగ్గురు అధికారులు విదేశాలకు వెళ్లినట్టు భావించిన అధికారులు.. వారిపై లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఇంటికి పోలీసులు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ప్రణీత్‌రావుకు రాధాకిషన్‌రావు ఇచ్చిన ఆదేశాలపై పోలీసులు విచారించారు. ముఖ్యంగా ఫోన్‌ట్యాపింగ్ సమాచారంతో ఎక్కడెక్కడ ఆపరేషన్ చేపట్టారు? హవాలా లావాదేవీల క్రమంలో ఏం జరిగింది? వ్యాపారులను బెదిరించి అక్రమంగా డబ్బు సంపాదించారన్న ఆరోపణలపై గుచ్చిగుచ్చి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లును పోలీసులు విచారిస్తున్న క్రమంలో బేగంబజార్‌లో కొందరు వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అప్పట్లో టాస్క్‌ఫోర్స్ తరచూ బేగంబజార్‌లో సోదాలు నిర్వహించేది. ఆ ప్రాంతంలో గంజాయి, హవాలా దందాల్లో ప్రమేయమున్న వ్యాపార సంస్థలపై దాడులు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులతో టాస్క్‌ఫోర్స్ అధికారులతో రిలేషన్ ఏర్పడిందనే ప్రచారమూ లేకపోలేదు. రాధాకిషన్‌రావు, గట్టుమల్లులను విచారిస్తున్న విషయం బయటకు రాగానే ఈ వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు సమాచారం. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్‌లో సుధీర్ఘంగా పనిచేసిన రాధాకిషన్‌రావుతోపాటు ఆయన టీమ్‌పై పలు ఆరోపణ లు ఉన్నాయి. ఆయన మల్కాజ్‌గిరి ఏసీపీగా ఉన్న సమయంలో ఓ కాంగ్రెస్ నేత ఆత్మహత్యకు కారణమయ్యారనే అభియోగాలు ఎదుర్కొన్నారు. విచారణ తర్వాత ఆ కేసు నుంచి బయటపడ్డారు. ఉద్యోగ విరమణ తర్వాత రెండు విడతలుగా ఆయనే ఓఎస్డీగా కొనసాగడం వెనుక అప్పటి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయనే వార్తలు లేకపోలేదు.అయితే శాసనసభ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో రాధాకిషన్‌రావుపై అప్పటి కమిషనర్ సందీప్ శాండిల్య ఎన్నికల కమిషనర్‌కు ప్రత్యేక నివేదిక పంపడంతో ఆయనను టాస్క్‌ఫోర్స్ బాధ్యతల నుంచి తప్పించారు. ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఇదిలావుండగా మరో ముగ్గురు టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి ఫోన్లను అధికారులు స్వాధీనం చేశారు. క్షేత్రస్థాయి ఆపరేషన్లలో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారిని కూడా విచారిస్తున్నట్లు సమాచారం. ఇక ప్రణీత్‌రావుకు డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తితోపాటు ఓ కానిస్టేబుల్ సైతం పోలీసుల అదుపులో వున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా డిసెంబర్ నాలుగున ఎస్ఐబీలో హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేయడంతోపాటు వాటిని మూసీ నదిలో పారేయడం వెనుక వీరి ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను ఐదురోజుల పోలీసుల కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏప్రిల్ రెండు వరకు కస్టడీ విధించింది.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ ట్యాక్స్ కోసం వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోల్డ్ స్టోరేజ్‌లో ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు. విద్యుత్ కోతలు మొదలయ్యాయని.. తాగునీటి ఎద్దడి నెలకొందని అయినా ప్రభుత్వానికి పట్టింపులేదని అన్నారు. రాష్ట్రంలో దొంగలు పోయి.. గజదొంగలు వచ్చారని ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పాలన నాలుగు ప్రధాన అంశాలపై సాగుతుందని అన్నారు. భవిష్యత్‌లో ఎట్టి పరిస్థితిల్లోనూ ఎరువుల ధరలు పెంచరాదని కేంద్రం నిర్ణయించిందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని చెప్పారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# 31న కేజ్రీవాల్ కోసం కూటమి భారీ ర్యాలీ

మొదటిపేజీ తరువాయి..

కూటమి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. రాజకీయ కుట్రలో భాగంగానే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని ఆరోపించింది. ఈ ఘటనపై ఇప్పటికే ఎన్నికల సంఘానికి కూటమి ఫిర్యాదు చేసింది. ఇక కేజ్రీవాల్‌కు మద్దతుగా దేశ రాజధానిలో ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం నుంచి, పోలీసుల నుంచి అనుమతి లభించినట్లుగా ఆప్ వర్గాలు చెబుతున్నాయి. ఇక ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, డెరెక్ ఓబ్రెయిన్, తిరుచ్చి శివ, ఫరూక్ అబ్దుల్లా, జార□ండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్, హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్, రాజారామ్ సోరెన్ సహా భారత కూటమి నాయకులు, ఇతరులు ఈ ర్యాలీలో పాల్గొననున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మార్చి 21న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అంతకముందు ఇదే కేసులో తొమ్మిది సార్లు ఈడీ సమన్లు జారీ చేసింది. కానీ విచారణకు మాత్రం ఆయన హాజరుకాలేదు. మరోవైపు అరెస్ట్ చేయకుండా జోక్యం చేసుకోవాలంటూ హైకోర్టును కేజ్రీవల్ ఆశ్రయించారు. కానీ అక్కడ నిరాశ ఎదురైంది. అరెస్ట్ ఆపలేమని తేల్చి చెప్పింది. అనంతరం కొన్ని నిమిషాల్లోనే ఈడీ అధికారులు కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా మార్చి 28 వరకు ఈడీ కస్టడీకి అనుమతి ఇచ్చింది. తిరిగి గురువారం కోర్టులో హాజరు పరచగా.. ఏప్రిల్ 1 వరకు.. అనగా నాలుగు రోజులు ఈడీ కస్టడీ పొడిగింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967